

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 222 | పేజీలు 17 | వెల 4/- | మంగళవారం 29 జూలై 2025




## పెట్టుబడులకు
# ఏపీ బెస్ట్ అండ్ సేఫ్ డెస్టినేషన్

- విశాఖ పెట్టుబడి సదస్సుకు సింగపూర్ కంపెనీలకు ఆహ్వానం
- ఏపీ-సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్‌కు శ్రీకారం
- పెట్టుబడులు పెట్టండి.. పేదలకు సాయం చేయండి: చంద్రబాబు పిలుపు
- పౌరసేవల డిజిటలైజేషన్, టెక్ బేస్డ్ పాలనపై ఏపీ దూసుకెళ్తోంది
- విస్తృత పారిశ్రామిక అవకాశాలకు ఏపీ వేదిక
- గ్రీన్ ఎనర్జీ, పోర్టులు, డేటా సెంటర్లు
- భవిష్యత్ రంగాల్లో ఏపీ ముందంజ
- స్టార్టప్ లకు ప్రత్యేక హబ్‌లు, వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ దిశగా కృషి
- అమరావతి- గ్రీన్ ఫీల్డ్ సిటీగా ప్రపంచ స్థాయిలో అభివృద్ధి
- భారత తూర్పు తీరానికి పెట్టుబడుల గేట్‌వే ఏపీ
- ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ రోడ్ షోలో సీఎం చంద్రబాబు
- పారిశ్రామికవేత్తలకు సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ఆర్థిక వ్యూహాలు, టెక్నాలజీ మిళితమై అభివృద్ధి బాటలో దూసుకెళ్తున్న ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల కోసం ప్రపంచానికి ఉత్తమ గమ్యం. సీఎం చంద్రబాబు సింగపూర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఏపీలోని పారిశ్రామిక అవకాశాలను గణాంకాలతో వివరించారు. విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో జరగనున్న పెట్టుబడి సదస్సుకు సింగపూర్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించారు. పీ4 ద్వారా సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, 2047 నాటికి స్వర్ణాంధ్రను సాకారం చేయనున్న ప్రభుత్వం, టెక్ ఆధారిత పాలన, గ్రీన్ ఎనర్జీ, లోకల్ టు గ్లోబల్ లాజిస్టిక్స్‌తో పెట్టుబడులకు భద్రత, భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

# ఏపీ పోర్టులకు సింగపూర్ మోడల్



- టువాస్ పోర్టు సందర్శించిన సీఎం చంద్రబాబు
- ఏఐ, ఆటోమేషన్ టెక్నాలజీపై అధ్యయం
- పోర్టుల ఆధునీకరణకు సింగపూర్ భాగస్వామ్యం
- పోర్టు ఆధారిత పరిశ్రమలపై చర్చలు
- ఏపీకి అంతర్జాతీయ ప్రమాణాల పోర్ట్ ప్లాన్
- రెండు గంటలపాటు టువాస్‌ను సందర్శించిన సీఎం టీం

# స్పోర్ట్స్‌తో ఏపీ అభివృద్ధి

- సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన సీఎం చంద్రబాబు
- అత్యుత్తమ క్రీడాకారుల కోసం ఏపీలో నూతన స్పోర్ట్స్ మిషన్
- క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగల అభివృద్ధికి బలం
- ఒలింపిక్ విజేతలకు రూ.7 కోట్ల వరకు ప్రోత్సాహం
- అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, మరో మూడు ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లు
- విజయవాడ, కడప, విజయనగరంలో స్పోర్ట్స్ స్కూళ్ల ప్రణాళిక
- సింగపూర్ మోడల్‌తో ఏపీ స్పోర్ట్స్ విజన్‌ను ముందుకు తీసుకెళ్తాం



## నైపుణ్యం నుంచి సామర్థ్యం వైపు:
# లోకేష్ విజన్ @ సింగపూర్



- చిరకాల విద్యకు స్వాగతం - ఏపీలో విద్యా మోడల్ మార్పు
- యువత భవిష్యత్తుకు సిద్ధంగా - ఏఐ, ఇన్నొవేషన్‌పై దృష్టి
- సింగపూర్ విశ్వవిద్యాలయాలతో సహకారం
- పరిశ్రమ-విద్య అనుసంధానం
- జీవితకాల అభ్యాసం కోసం నైపుణ్య విశ్వవిద్యాలయాలు
- గ్లోబల్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యాలకు ఏపీ సిద్ధం
- ఏఐ, బ్లాక్‌చెయిన్‌లో పెట్టుబడులు
- సాంకేతికత ఆధారిత అభివృద్ధి లక్ష్యం
- సింగపూర్ విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



# గిన్నిస్‌లో ఏపీ మెగా పీటీఎం

- 53.4 లక్షల తల్లిదండ్రులు, టీచర్ల పాల్గొనడంతో ప్రపంచ రికార్డు
- 1.5 కోట్ల మంది పరోక్ష, ప్రత్యక్ష భాగస్వామ్యంతో అద్భుత ఘనత
- ఈ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం: మంత్రి నారా లోకేష్
- 61000 పాఠశాలల డేటా, గిన్నిస్ బృందం అధికారిక ధృవీకరణ
- అమరావతిలో గిన్నిస్ సర్టిఫికేట్ ప్రదానం






# పెట్టుబడులకు..

# ఏపీ బెస్ట్ అండ్ సేఫ్ డెస్టినేషన్

- **విశాఖ పెట్టుబడి సదస్సుకు సింగపూర్ కంపెనీలకు ఆహ్వానం**
- **ఏపీ-సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్‌కు శ్రీకారం**
- **పెట్టుబడులు పెట్టండి...పేదలకు సాయం చేయండి: చంద్రబాబు పిలుపు**
- **పౌరసేవల డిజిటలైజేషన్, టెక్ బేస్డ్ పాలనపై ఏపీ దూసుకెళ్తోంది**
- **విస్తృత పారిశ్రామిక అవకాశాలకు ఏపీ వేదిక**
- **గ్రీన్ ఎనర్జీ, పోర్టులు, డేటా సెంటర్లు**
- **భవిష్యత్ రంగాల్లో ఏపీ ముందంజ**
- **స్టార్టప్‌లకు ప్రత్యేక హబ్‌లు, వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ దిశగా కృషి**
- **అమరావతి- గ్రీన్ ఫీల్డ్ సిటీగా ప్రపంచ స్థాయిలో అభివృద్ధి**
- **భారత తూర్పు తీరానికి పెట్టుబడుల గేట్‌వే ఏపీ**
- **ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ రోడ్ షోలో సీఎం చంద్రబాబు**
- **పారిశ్రామికవేత్తలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**అమరావతి, జూలై 28(ఎల్లో సింగం):** పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ఎంపికని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మీ పెట్టుబడులు అత్యంత భద్రంగా ఉంటాయని కూడా పారిశ్రామికవేత్తలకు భరోసానిచ్చారు. ఈ ఏడాది నవంబర్‌లో విశాఖలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ తరపున రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సమావేశానికి సింగపూర్ కంపెనీల ప్రతినిధులతోపాటు ఏపీనుంచీ పెద్దఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు. రోడ్ షోలో ఏపీలో అమలు చేస్తోన్న పారిశ్రామిక అనుకూల పాలసీలు, ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలతోపాటు ఏపీ అభివృద్ధి కోసం రూపొందించిన 2047 స్వర్ణాంధ్ర ప్రణాళికలపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు రావాల్సిందిగా సింగపూర్ కంపెనీలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ. "అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం 2014లో సింగపూర్ దేశానికి వచ్చాను. ఉచితంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చారు. గత ఐదేళ్లకాలంలో జరిగిన పరిణామాలతో సింగపూర్ ప్రభుత్వంతో ఏపీ సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుత పర్యటన ద్వారా వాటి పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాను. సింగపూర్ అవినీతిరహిత దేశం. అందుకే నాకు సింగపూర్ అంటే అభిమానం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ సమీపంలో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించారు. సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్టణంలో పెట్టుబడుల సదస్సు ఉంది. సింగపూర్‌నుంచి డెలిగేషన్ ఆ పెట్టుబడుల సదస్సుకు రావాలి. విశాఖ సదస్సులో పెట్టుబడులపై ఎంఓయూలు కుదుర్చుకుందాం. అతి పెద్ద సుదీర్ఘ తీరప్రాంతం ఏపీ సొంతం. భారతదేశం అతివేగంగా అభివృద్ధి చెందుతుంది. గతంలో పీ-3 అమలు చేశాం. ఇప్పుడు పీ-4 ప్రారంభించాం. పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గించడమే పీ-4 మిషన్ ఉద్దేశ్యం. పేదలకు చేయూత ఇవ్వడమనేది ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. పెట్టుబడులే కాదు.. పేదలకూ సాయం చేయాలని ఇదే వేదికగా కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### ఏపీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు

"సింగపూర్ స్ఫూర్తితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 2047కు స్వర్ణాంధ్ర సాధించాలనే లక్ష్యంతో ప్రజల సామాజిక, ఆర్థిక పురోగతిపై పని చేస్తున్నాం. ఉద్యోగాల కల్పనలో సింగపూర్ ప్రభుత్వానిది అత్యుత్తమ మోడల్. సమీప భవిష్యత్తులో సంప్రదాయ విద్యుత్ వినియోగం నుంచి గ్రీన్ ఎనర్జీ వినియోగానికి మారుతాం. ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా ఉండటంతోపాటు పెట్టుబడులకు భద్రత ఉంటుంది. అమరావతి, విశాఖ, తిరుపతి లాజిస్టిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. పెట్టుబడిదారులకు అవసరమైన నైపుణ్యమున్న వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉంచేలా చూస్తున్నాం. పరిశోధనలకు, ఫ్యూచర్ టెక్నాలజీ కోసం అమరావతి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా ఏపీనుంచే మూడోవంతు గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పారిశ్రామికాభివృద్ధి కోసం 24 థీమాటిక్ పాలసీలు రూపొందించాం. తక్కువ వ్యయంతో రవాణా, సర్క్యులర్ ఎకానమీని అమలు చేయడం ద్వారా సుస్థిర భవిష్యత్తు దిశగా అడుగులు వేస్తున్నాం. ఎలక్ట్రానిక్ మొబిలిటీ, వేస్ట్ రీసైకిలింగ్, ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులు, ఏరోస్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ, మారిటైమ్, మైనర్ మినరల్, స్పోర్ట్స్, టెక్స్‌టైల్ పాలసీలు రూపొందించాం. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్స్, డేటా సెంటర్, ఇన్నోవేషన్, స్టార్టప్ పాలసీలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాం. ఆరు ఆపరేషనల్ పోర్టులు ప్రస్తుతం ఏపీలో అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే మరో 4 పోర్టులు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయి. దేశంలోని మారిటైమ్ కార్గోలో 30శాతం ఏపీనుంచే జరుగుతోంది. మారిటైమ్ కార్గో రంగంలో ఏపీకి ఎంతమేర అవకాశాలు ఉన్నాయో మీరే ఊహించుకోవచ్చు. ఏపీకి అనుబంధంగా ఉన్న రాష్ట్రాలనుంచి పెద్దఎత్తున పోర్టు కార్గో హ్యాండ్లింగ్‌కు అవకాశం ఉంది. ఏపీలో 7 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్నాయి. అలాగే మరో 9 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణం కూడా చేయాలని భావిస్తున్నాం. ఇన్నోవేషన్ సహా విమానాల మరమ్మత్తులు, నిర్వహణ, ఓవర్ హాలింగ్ రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించేలా విధానాలు రూపొందించాం. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్, రైల్ కార్గోలాంటి సదుపాయాలు కూడా ఏపీలో ఉన్నాయి. తక్కువ వ్యయంతో రవాణా అన్నదే మా లక్ష్యం. తద్వారా ఎగుమతులు, దిగుమతులకు పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి" అని చంద్రబాబు వివరించారు.

పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా కారిడార్లు, క్లస్టర్లు, పార్కులు

"ఏపీలో ఉన్న మూడు పారిశ్రామిక కారిడార్ల ద్వారా విస్తృతంగా పారిశ్రామిక అవకాశాలు పెరుగుతాయి. విశాఖ-చెన్నై, బెంగుళూరు- హైదరాబాద్, బెంగుళూరు-చెన్నై పారిశ్రామిక కారిడార్లలో పెట్రో కెమికల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీ లాంటి పరిశ్రమలకు అవకాశం ఉంది. ఇవి ఏపీకి సానుకూలమైన అంశాలు. ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లుగా కొప్పర్తి, శ్రీసిటీలాంటి క్లస్టర్లు ఉన్నాయి. విశాఖలో ప్రభుత్వరంగ స్టీల్ ప్లాంట్ ఉంది. దానికి సమీపంలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. అదానీ గ్రూప్ కూడా విశాఖలో ఓ డేటాసెంటర్ ఏర్పాటు చేయబోతోంది. గూగుల్ కూడా ఇక్కడే డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. బ్రౌన్ ఫీల్డ్ సిటీగా సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో గ్రీన్ ఫీల్డ్ సిటీగా అమరావతిని ఇప్పుడు నిర్మించబోతున్నాం. 33 వేల ఎకరాలు భూసమీకరణ ద్వారా తీసుకుని రాజధానిని నిర్మించటం చరిత్రలో ఎక్కడా లేదు. నగరాలు, ప్రాంతాలు అభివృద్ధి చేసినప్పుడు సంపద సృష్టి జరగాలన్నదే నా లక్ష్యం. హైదరాబాద్-అమరావతి-బెంగుళూరు- చెన్నై నగరాల్లో ఐదుకోట్ల మందిని కలిపేలా త్వరలో బుల్లెట్ ట్రైన్ రానుంది. బెంగుళూరుకు సమీపంలో ఓర్వకల్లును, చెన్నైకి సమీపంలో శ్రీసిటీని అభివృద్ధి చేస్తున్నాం. పరిశ్రమలు వస్తే సంపద వస్తుంది. అభివృద్ధి సాకారం అవుతుంది. సంక్షేమం చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్‌లో వివరించారు. స్టార్టప్ ఎకో సిస్టం కోసం ప్రత్యేక హబ్‌లు "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి, అనంతపురం, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ నగరాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసి అభివృద్ధి సాధించేలా వివిధ పారిశ్రామికవేత్తలకు అప్పగించాం. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రతీ కుటుంబం నుంచి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం తీసుకువచ్చాం. పర్యాటకంలో పెద్దఎత్తున పెట్టుబడులకు, ఉపాధి కల్పనకు అవకాశం ఉంది. పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు, నేషనల్ పార్కులు, బౌద్ధ ఆరామాలు ఇలా వేర్వేరు ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. పెద్దఎత్తున హోటల్ రూములను

తరువాయి 3లో..

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.


### మీరు పంపవలసినవి:

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# మా ప్రభుత్వం పెట్టుబడుల ఫ్రెండ్

- ❑ సింగపూర్ వాణిజ్య, శాస్త్ర సాంకేతిక మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం, మంత్రుల భేటీ
- ❑ గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్ కారిడార్లు, పోర్టుల అభివృద్ధిలో సహకారం కోరిన ఏపీ
- ❑ డేటా సెంటర్ల ఏర్పాటుకు సింగపూర్ భాగస్వామ్యం కీలకం
- ❑ లాజిస్టిక్స్ అభివృద్ధిలో సింగపూర్ అనుభవం నుంచి నేర్చుకుంటాం
- ❑ హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేయాలన్న సింగపూర్ ఉద్దేశం
- ❑ గత పొరపాట్లు పునరావృతం కాదు
- ❑ విశ్వాసమే పెట్టుబడికి బలం: సీఎం
- ❑ విశాఖలో నవంబరులో జరిగే భాగస్వామ్య సదస్సుకు సింగపూర్ మంత్రికి సీఎం ఆహ్వానం
- ❑ ప్రపంచ బ్యాంకుతో కలిసి పనిచేస్తున్నాం - టాన్ సీ లాంగ్ వెల్లడి
- ❑ సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ





**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు చేపట్టిందని.. వీటికి సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్‌లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు కోరారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగాఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలు అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరిచేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్‌పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్‌షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్‌ను చూసే గతంలో హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌ను సీఎం ఆహ్వానించారు.

**గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తి**

ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్–ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణంలాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఈ సందర్భంగా పీ సీఎం చంద్రబాబాకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన విషయాన్ని సింగపూర్ మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.




# పెట్టుబడులకు ఏపీ బెస్ట్ అండ్ సేఫ్ డెస్టినేషన్

*2వ పేజీ తరువాయి..*

సిద్ధం చేయటంతోపాటు హోంస్టేకు కూడా అవకాశాలు కల్పిస్తున్నాం. పర్యాటక రంగానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలను త్వరలోనే సాధించబోతున్నాం. అమరావతిని అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దబోతున్నాం. నగర నిర్మాణంలో భూగర్భంలోనే కేబుళ్లు, డ్రెయినేజీ, విద్యుత్ వ్యవస్థ ఉండేలా తీర్చిదిద్దుతున్నాం. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థను కూడా తీసుకురాబోతున్నాం. ఈ స్ఫూర్తిని కూడా సింగపూర్ నుంచే తీసుకున్నాం. సింగపూర్ దేశంలోని హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో ఏపీలోనూ వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దేందుకు అవకాశాలు ఉన్నాయి. కృష్ణా, గోదావరిలాంటి జీవనదులు, విస్తృతమైన జలవనరులు ఉన్నాయి” అని ముఖ్యమంత్రి వివరించారు.

**ఏపీలో పెట్టుబడులు భద్రం- టెక్నాలజీ అనుసంధానం**

“కూటమి ప్రభుత్వం టెక్నాలజీకి పెద్ద పీట వేస్తోంది. ప్రస్తుతం డీప్ టెక్నాలజీ, టెక్ బేస్డ్ విద్యా వ్యవస్థపై ఏపీ ప్రభుత్వం పని చేస్తోంది. అమరావతిలో క్వాంటం వ్యాలీని నిర్మిస్తున్నాం. వివిధ విభాగాల సమాచారాన్ని డేటా లేక్ ద్వారా అనుసంధానిస్తాం. ఏఐ ద్వారా ఈ సమాచారాన్ని విశ్లేషించి పౌరసేవల్ని వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ద్వారా భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీని సాధించాలన్నదే మా లక్ష్యం. భారత్ లక్ష్యంలో 160 మెగావాట్లను ఉత్పత్తి చేసే దిశగా ఏపీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ రంగంలో సింగపూర్ కంపెనీలకు విస్తృతమైన అవకాశాలున్నాయి. అమరావతి నిర్మాణంతోపాటు ఏరోస్పేస్, డిఫెన్సు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, డీప్ టెక్, ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ల రంగంలో అపారమైన పెట్టుబడి అవకాశాలున్నాయి. అలాగే లాజిస్టిక్స్, ఫార్మా, బయోటెక్నాలజీ, పర్యాటకరంగంలో విస్తృత అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాను. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రండి. గ్లోబల్లీ కాంపిటీటివ్, ఇన్నోవేషన్ డ్రివెన్ సొసైటీలో భాగం కావాలని సింగపూర్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాను. సింగపూర్ ప్రభుత్వంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధుల్ని కలిశాను. మీ పెట్టుబడులకు బెస్ట్ అండ్ సేఫ్ ప్లేస్‌గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. భారత తూర్పుతీరానికి ఏపీ పెట్టుబడుల గేట్ వేగా ఉంటుంది” అని ముఖ్యమంత్రి వివరించారు.

**ఆంధ్రా- సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్**

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం తర్వాత జరిగిన ముఖాముఖిలో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సింగపూర్–ఏపీ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. యువ పారిశ్రామికవేత్తలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందనే ప్రతిపాదన వచ్చింది. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. స్టార్టప్ కంపెనీలకు తాము ఎప్పుడూ అనుకూలంగానే ఉంటామని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలనుంచి వచ్చిన ప్రతిపాదన మేరకు సింగపూర్–ఏపీ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. ఈ రోడ్ షోలో మంత్రులు లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# స్పోర్ట్స్‌తో ఏపీ అభివృద్ధి

- సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన సీఎం చంద్రబాబు
- అత్యుత్తమ క్రీడాకారుల కోసం ఏపీలో నూతన స్పోర్ట్స్ మిషన్
- క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగల అభివృద్ధికి బలం
- ఒలింపిక్ విజేతలకు రూ.7 కోట్ల వరకు ప్రోత్సాహం
- అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, మరో మూడు ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లు
- విజయవాడ, కడప, విజయనగరంలో స్పోర్ట్స్ స్కూళ్ల ప్రణాళిక
- సింగపూర్ మోడల్‌తో ఏపీ స్పోర్ట్స్ విజన్‌ను ముందుకు తీసుకెళ్తాం



**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):**

క్రీడలతోనూ పర్యాటక– వాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని... అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధానత్య ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతోపాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం సింగపూర్ పర్యటనలో రెండో రోజు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును ముఖ్యమంత్రి సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతోపాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2నుంచి 3 శాతానికి పెంచామని, అలాగే ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్, నేషనల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికిచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్–1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతోపాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

### 12వ ఏట నుంచే క్రీడల్లో శిక్షణ

ప్రపంచస్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్‌లో హై పెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు వివరించారు.

# ఏపీ పోర్టులకు సింగపూర్ మోడల్

- టువాస్ పోర్టు సందర్శించిన సీఎం చంద్రబాబు
- ఏఐ, ఆటోమేషన్ టెక్నాలజీపై అధ్యయం
- పోర్టుల ఆధునీకరణకు సింగపూర్ భాగస్వామ్యం
- పోర్టు ఆధారిత పరిశ్రమలపై చర్చలు
- ఏపీకి అంతర్జాతీయ ప్రమాణాల పోర్ట్ ప్లాన్
- రెండు గంటలపాటు టువాస్‌ను సందర్శించిన సీఎం టీం



**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):**

సింగపూర్ పర్యటనలో భాగంగా రెండో రోజు సీఎం చంద్రబాబు ఆ దేశం నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్‌ను సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో పెద్దఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీరప్రాంతం ఆధారంగా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథార్టీ రీజనల్ సీఈఓ విన్సెంట్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యాకలాపాలువంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహాణలో ఏఐలాంటి సాంకేతిక అంశాలను ఏవిధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది.. ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ.1.7 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథార్టీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసిందని విన్సెంట్ చెప్పారు.

### ఏపీ పోర్టులకు సింగపూర్ సాంకేతికత

ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది. పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై సింగపూర్ అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్, గ్రీన్ పోర్టు డెవలప్మెంట్, పోర్టుల్లో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సమగ్రమైన ప్రణాళికలువంటి విషయాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్‌ను అనుసరించే అంశాన్ని కూడా సీఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దీంట్లో భాగంగా సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యం, టెక్నాలజీ ట్రాన్సఫర్, జాయింట్ వెంచర్ల ఏర్పాటువంటి విషయాలపై పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ అధికారులతో సీఎం బృందం చర్చించింది. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు టువాస్ పోర్టును సందర్శించారు.





# గిన్నిస్‌లో ఏపీ మెగా పీటీఎం

**అమరావతి, జూలై 28(ఎల్లో సింగం):**
ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం) నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగులో భాగమయ్యారు.

జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మెగా పీటీఎంని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ





విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు.

మెగా పీటీఎం నుండి సేకరించిన డేటాను నిశితంగా ఆడిట్ చేసిన తర్వాత ఈ రికార్డును అధికారికంగా గిన్నిస్ రికార్డు బృందం ధ్రువీకరించింది. ఇందులో మూడు ఫోటోగ్రాఫ్‌లు, ఒక వీడియో, తల్లిదండ్రులు.. ఉపాధ్యాయుల సంఖ్య, పాల్గొన్న ప్రతి పాఠశాల నుండి ఇక స్వతంత్ర ప్రత్యక్ష సాక్షి ద్వారా డేటాను లీప్ (ఎల్ఈఏపీ) యాప్ ద్వారా సేకరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నియమించిన 40 మందికి పైగా ఆడిటర్లు ఈ అవార్డును నిర్ధారించడానికి 61000 పాఠశాలల నుండి సేకరించిన డేటాను విశ్లేషించారు. అధికారిక గిన్నిస్ ప్రపంచ రికార్డు ధృవపత్రం ఆగస్టు రెండవ వారంలో అమరావతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తారు.

విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు తీసుకొస్తున్న ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా అందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తున్న ప్రభుత్వం, రాష్ట్ర విద్యా శాఖ, సమగ్రశిక్ష, ఉపాధ్యాయులకు మెగా పీటీఎం నిర్వహణ ద్వారా అందిన గిన్నిస్ అవార్డు ఎనలేని ప్రోత్సాహంగా నిలుస్తుందని సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

# సింగపూర్‌లో పెట్టుబడుల మేళా

### *సీఎం చంద్రబాబు 3వ రోజు కీలక సమావేశాలు*

- **గూగుల్, యూట్యూబ్, మురాటాతో కీలక ఒప్పందాల దిశగా చర్చలు**
- **ఫిన్‌టెక్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్**
- **సింగపూర్ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో ముఖాముఖి**
- **యూట్యూబ్ అకాడమీతో అవగాహన ఒప్పందం సిద్ధం**
- **విల్మర్, క్యారియర్, టీవీఎస్ లాంటి దిగ్గజాలతో పెట్టుబడి చర్చలు**
- **బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో గ్లోబల్ పార్టనర్‌లతో నెట్‌వర్కింగ్**
- **జురాంగ్ ఐలాండ్‌లో లాజిస్టిక్స్, హౌసింగ్ మోడల్స్ పై అధ్యయనం**
- **ఏపీ - పెట్టుబడులకు భరోసా, అభివృద్ధికి నాంది**

**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):**
సింగపూర్ పర్యటనలో మూడో రోజూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీకి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్, ఆరోగ్య, పరిశ్రమలు, మౌలికసదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం, మాజీ ప్రధాని లీ హ్సియన్ లూంగ్‌తోనూ భేటీ అవుతారు. అలాగే సింగపూర్‌లోని వివిధ ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించనుంది. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 7 గంటలకు యువతకు డిజిటల్ నైపుణ్యాలను అందించేందుకు యూట్యూబ్ అకాడమీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. యూట్యూబ్ అకాడమీ ప్రతినిధులు గౌతమ్ ఆనంద్, అజయ్ విద్యాసాగర్, శ్రీనివాస్ సూరపనేనితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సమావేశం**

ఉదయం 7.30 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత, క్లౌడ్ ఆధారిత సేవలు, డిజిటల్ ఇండియా లక్ష్యాలపై గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. ఉదయం 8 గంటలకు మైక్రో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచశ్రేణి కంపెనీ మురాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై తయారీ, రీసెర్చ్ యూనిట్లను ఏపీలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుపుతారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్ కండిషనింగ్, కూలింగ్ టెక్నాలజీలో మేటి సంస్థ అయిన క్యారియర్ ప్రతినిధులతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనపై సంప్రదింపులు జరుపుతారు. ఉదయం 9 గంటలకు ప్రపంచంలోని అతిపెద్ద అగ్రిగల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలలో ఒకటైన విల్మర్ ఇంటర్నేషనల్ సీఈఓ క్వాక్ కూన్ హాంగ్‌తో సమావేశం కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతుల అవకాశాలపై సీఎం చర్చించనున్నారు.

**బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం**

మరోవైపు ఉదయం 9.30 గంటలకు షాంగ్రీలాలో జరిగే బిజినెస్ రౌండ్‌టేబుల్, నెట్‌వర్కింగ్ లంచ్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్లు, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్... థీమ్‌పై చర్చిస్తారు. ఎస్‌టీటీ జీడీసీ, కాంటియర్ సిస్టమ్స్, ఆరియన్‌ప్రో, ఆంకోషాట్, వాటర్‌లీప్, జీటీఎఫ్ఎన్, ఫాదమ్ ఎక్స్, ఏస్ డాట్ ఎస్‌జీ తదితర సంస్థలకు చెందిన ప్రముఖులు రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగ˝రత్నంతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఏపీకి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలపై సింగపూర్ భాగస్వామ్యం అంశంపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు సింగపూర్ మాజీ ప్రధాని లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. పారదర్శక పాలన, స్మార్ట్ సిటీ అభివృద్ధిలో సింగపూర్ అనుభవాన్ని రాష్ట్రానికి అందించడంపై చర్చిస్తారు. మధ్యాహ్నం 2.45 గంటలకు జురాంగ్ పెట్రో కెమికల్ ఐలాండ్‌ను ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సందర్శించనుంది. పారిశ్రామికవాడల్లో నివాస ప్రాంతాలు, లాజిస్టిక్స్ హబ్‌ల ఏర్పాటుపై అధ్యయనం చేయనున్నారు. అనంతరం టీవీఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణుతో సమావేశమై వాహన తయారీ రంగం, ఆటోమొబైల్ పార్కులపై చర్చిస్తారు. అనంతరం బిజినెస్ నెట్‌వర్కింగ్‌పై ఏర్పాటు చేసిన విందు సమావేశానికి సీఎం హాజరుకానున్నారు. సమావేశంలో అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో నూతన ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, గ్లోబల్ పెట్టుబడులపై సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

## నైపుణ్యం నుంచి సామర్థ్యం వైపు

# లోకేష్ విజన్ @ సింగపూర్

- చిరకాల విద్యకు స్వాగతం - ఏపీలో విద్యా మోడల్ మార్పు
- యువత భవిష్యత్తుకు సిద్ధంగా - ఏఐ, ఇన్నొవేషన్‌పై దృష్టి
- సింగపూర్ విశ్వవిద్యాలయాలతో సహకారం
- పరిశ్రమ-విద్య అనుసంధానం
- జీవితకాల అభ్యాసం కోసం నైపుణ్య విశ్వవిద్యాలయాలు
- గ్లోబల్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యాలకు ఏపీ సిద్ధం
- ఏఐ, బ్లాక్‌చెయిన్‌లో పెట్టుబడులు
- సాంకేతికత ఆధారిత అభివృద్ధి లక్ష్యం
- సింగపూర్ మోడల్స్ అనుసరించి నైపుణ్య శక్తిని మలుచుకోనున్న ఏపీ
- సింగపూర్ విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్




**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):**

టెక్నాలజీ శరవేగంతో అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధికి ఇకపై సాంప్రదాయ విద్యావిధానం సరిపోదు.. నాల్గవ పారిశ్రామిక విప్లవం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా సామర్థ్యాలను కూడా కోరుతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సింగపూర్‌లో "నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం (Skills to Competencies, Accelerating Workforce Transformation)" అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... డైనమిక్ వాతావరణంలో సంక్లిష్ట సమస్యలను స్వీకరించే, ఆవిష్కరించే, పరిష్కరించే సామర్థ్యం కూడా కలిగి ఉండాలన్నారు. ఏపీ ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా మా రాష్ట్రాన్ని ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా ఉంచేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. మేము యువతను ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో వారిని సిద్ధం చేస్తున్నాం. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏపీలోని యూనివర్సిటీల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నాం, సాంప్రదాయ విద్యావిధానానికి స్వస్తిపలుకుతూ కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నాం. రీసెర్చ్, ఇన్నొవేషన్, స్టూడెంట్ ఎక్స్చేంజి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ లపై సింగపూర్ వర్సిటీలతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేసే సినర్జీలను తయారుచేయడానికి ఆంధ్రప్రదేశ్, ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు కలసి పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో ప్రపంచవ్యాప్తంగా సింగపూర్ అగ్రగామిగా ఉంది. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్‌టీయూ), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (ఎన్‌యూఎస్‌ఎస్) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయి. ఎన్‌టీయూలో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, ఎన్‌యూఎస్‌ఎస్‌లో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియ ప్రారంభించాం. ఏపీలో జీవితకాల అభ్యాసం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి సింగపూర్‌లోని నిరంతర విద్యావ్యవస్థ నుండి ఉత్తమ పద్ధతులను, అనుసరించదగిన సహకారాన్ని తాము కోరుకుంటున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యారంగం సహకారం ముఖ్యమైంది. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ (ఎస్‌ఎంయూ), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ (ఎస్‌యూటీడీ) వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయి. విద్యార్థులను విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగం కన్సార్టియాను రూపొందించడానికి మేము కృషి చేస్తున్నాం. విద్యారంగం, పరిశ్రమల నడుమ అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి ఎస్‌ఎంయూ, ఎస్‌యూటీడీలతో కలిసి పనిచేయడానికి తాము ఆసక్తిగా ఉన్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఏఐలో కలిసి పనిచేద్దాం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ద్వారా భవిష్యత్ పని విధానం రూపుదిద్దుకుంటోంది. సింగపూర్ ఏఐ పరిశోధన, అప్లికేషన్‌లో ముందంజలో ఉంది. ఎస్‌ఎంయూ ఆధ్వర్యంలోని CARE.AI ల్యాబ్ వంటి సంస్థలు ముందంజలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు మేము ఏఐ, బ్లాక్‌చెయిన్, IoTలలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఏఐ పరిశోధన కేంద్రాలు, ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాం. ఏఐ-కేంద్రీకృత విద్యా కార్యక్రమాలు, పరిశోధన కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ఎస్‌ఎంయూతో కలిసి పనిచేయడానికి మేము ఆసక్తిగా ఉన్నాం, ఇది మన రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుస్తుందని మంత్రి లోకేష్ వివరించారు.

సింగపూర్‌లోని స్కిల్ ఎస్‌ఎస్‌జీ వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. వియత్నాం, ఇతర ప్రాంతాల్లో వారి పని విధానం శ్రామిక శక్తి పరివర్తనలో నిబద్ధతకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను మేము అమలు చేస్తున్నాం. మా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జీ వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

అంతర్జాతీయాకరణ అనేది నేటి ఆధునిక విద్యలో కీలకమైన అంశం. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ (ఎన్‌యూఎస్) వంటి సంస్థలు విద్యార్థుల అభివృద్ధి, అంతర్జాతీయ సహకారంలో ప్రపంచ ప్రమాణాలను నిర్దేశించాయి. ఆంధ్రప్రదేశ్‌లో, మా విద్యార్థులు అంతర్జాతీయ అనుభవాన్ని పొందేందుకు వీలు కల్పించే గ్లోబల్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యాల కోసం మేం ఎదురు చూస్తున్నాం. స్టూడెంట్ ఎక్స్చేంజి కార్యక్రమాలు, ఉమ్మడి పరిశోధన, సహకార ప్రాజెక్టులను సులభతరం చేయడానికి ఎన్‌యూఎస్, ఇతర సింగపూర్ సంస్థలతో భాగస్వామ్యం వహించే మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

శ్రామికశక్తి పరివర్తనలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లు ఏ ఒక్క ప్రాంతానికి మాత్రమే పరిమితమైనవి కావు, అవి ప్రపంచ స్వభావం కలిగి ఉంటాయి. అందుకు తగ్గట్టుగానే మన పరిష్కారాలు కూడా ఉండాలి. కలిసి పనిచేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్, సింగపూర్ ఇరు ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చే సినర్జీలను తయారుచేయవచ్చు, దీనివల్ల శ్రామికశక్తి పరివర్తనకు ప్రపంచ ఉదాహరణగా కూడా ఏపీ - సింగపూర్ నిలుస్తాయి. నైపుణ్యాలను సామర్థ్యాలుగా మార్చే విద్య జీవితాంతం ఉపయోగపడుతుంది. శ్రామికశక్తిని భవిష్యత్తుకు సిద్ధం చేయడమేగాకుండా ఉమ్మడి దార్శనికతకు మనం కట్టుబడి ఉందాం. ఈ దిశగా ఫలవంతమైన చర్చలు, సహకారం కోసం తాను ఎదురుచూస్తానని మంత్రి లోకేష్ చెప్పారు.

ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్.రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసిసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్‌ఎస్‌జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్స్ చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.



- ఒక్క ఎంఓయు చాలు.. పూర్తి బాధ్యత ప్రభుత్వమే: మంత్రి లోకేష్
- సింగపూర్ మోడల్‌తో అర్బన్ ప్లానింగ్‌కు సహకారం
- ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్‌లో భారీ అవకాశాలు

# పెట్టుబడులకు భరోసా – ఏపీకి సింగపూర్‌తో కొత్త దిశ

- ఆర్సెలర్ మిట్టల్, రెన్యూ పవర్‌తో భారీ ఒప్పందాలు
- ఏపీలో ఎలక్ట్రానిక్స్ హబ్ లక్ష్యంగా పాలసీ 4.0
- సీఎం నెలవారీ సమీక్షలు.. పారదర్శక పాలన హామీ
- ఇన్నొవేషన్ - ఇన్వెస్ట్‌మెంట్ - ఇంపాక్ట్: లోకేష్ దృష్టి

**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):**

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక.. ఆ ప్రాజెక్టు పూర్తి బాధ్యత మాదే, ఆ తర్వాత ప్రాజెక్టు తమదిగా భావించి అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ – సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్, సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. అర్బన్ ప్లానింగ్ గవర్నెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సింగపూర్ సహకారాన్ని ఏపీ ప్రభుత్వం కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో చంద్రబాబునాయుడు విజ్ఞప్తి మేరకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సింగపూర్ ప్రభుత్వం అమరావతి మాస్టర్ ప్లాన్ అందించిందని తెలిపారు. 974 కి.మీ.ల సువిశాల తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్స్, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, బయో టెక్నాలజీ వంటి రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆదిత్య మిట్టల్‌తో కేవలం ఒక్క జూమ్ కాల్ సంభాషణతో భారతదేశంలోనే అతిపెద్దదైన ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను ఏపీలో ఏర్పాటు చేయడానికి అంగీకరించారని, తమ ప్రభుత్వంపై నమ్మకానికి ఇదొక నిదర్శనమని చెప్పారు. రెన్యూ పవర్ సంస్థ ఇండియాలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అనంతపురం జిల్లాలో పనులు ప్రారంభించిందని తెలిపారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ఇటీవల ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0తో ఏపీ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మారబోతోందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు అవసరమైన మ్యాన్ పవర్, వర్క్ ఫోర్స్ తమవద్ద సిద్ధంగా ఉందని చెప్పారు. హైటెక్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు అవసరమైన ఆర్ అండ్ డి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన అనుమతులు, సౌకర్యాలు, ప్రోత్సాహకాలపై సీఎం చంద్రబాబు నెలవారీ సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో పనిచేస్తున్న శాసనసభ్యుల్లో 50శాతం, మంత్రివర్గంలో 75శాతం కొత్తవారు, సింగపూర్ నుంచి ఏపీలో పరిశ్రమల స్థాపనకు వచ్చే ఇన్వెస్టర్లకు అవసరమైన పూర్తిస్థాయి మద్దతు మా నుంచి మీకు అందుతుంది. ఇన్నొవేషన్, ఇన్వెస్ట్‌మెంట్, ఇంపాక్ట్ సహకారాన్ని తాము సింగపూర్ నుంచి కోరుకుంటున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# సోలార్ శక్తిలో ఏపీకి నూతన వెలుగు!

- ఎవర్‌వోల్ట్‌ను ఆహ్వానించిన మంత్రి లోకేష్
- 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం
- ఐటీఐల్లో స్కిల్ ట్రైనింగ్‌కు సహకారం
- సోలార్ యూనిట్ ఏర్పాటు అంశంపై పరిశీలనలో ఎవర్‌వోల్ట్




**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఈ రంగంలో ప్రఖ్యాతి చెందిన ఎవర్‌వోల్ట్ కంపెనీ చైర్మన్ సైమన్ టాన్‌కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సైమన్ టాన్‌తో సింగపూర్‌లో భేటీ అయిన మంత్రి లోకేష్ 2029నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ – 2024ను ప్రకటించాం. రెన్యూ, సుజలాన్ వంటి పెద్ద సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఆంధ్రప్రదేశ్‌లో భారీస్థాయిలో సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి. ఏపీలో అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్‌వోల్ట్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి. ఏపీలోని ఐటీఐల్లో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్‌కు సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై ఎవర్ వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్ స్పందిస్తూ... ఏపీలో ఎంపికచేసిన ఒక ఐటిఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. బెంగళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఎవర్ వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ... సోలార్ సెల్స్, మాడ్యూల్స్, రూఫ్‌టాప్ సొల్యూషన్స్, ఎనర్జీ స్టోరేజి ఉత్పత్తుల్లో ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. ఈ ఏడాది మార్చినాటికి 1 గిగావాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన తమ సంస్థ... 2026నాటికి 3గిగావాట్ల చేరుకునే లక్ష్యంతో పనిచేస్తోందని చెప్పారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి ఏపీలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ టాన్ చెప్పారు.

# ఏపీ ఎయిర్‌బస్ ఎంఆర్‌ఓకి హబ్!

- భారత విమానయాన మార్కెట్‌కు ఏపీకీ హబ్
- ఏషియా పసిఫిక్ అధిపతితో లోకేష్ చర్చలు
- ఎయిర్‌బస్ సేవల విస్తరణకు ఉత్తమ గమ్యం ఏపీ
- పారిశ్రామిక మౌలిక వసతులతో సమగ్ర మద్దతు

**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):** ఏపీలో ఎయిర్‌బస్ మెయింటెనెన్స్, రిపైర్, ఓవర్ హాల్ (ఎంఆర్‌ఓ) హబ్ అభివృద్ధికి సహకరించాలని ఆ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీకి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌బస్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో సింగపూర్‌లో భేటీ అయిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారతదేశంలో విమానాల సాంద్రత ఎక్కువగా ఉందన్నారు. పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, ఆగ్నేయాసియా మార్కెట్ల నుండి కూడా డిమాండ్ పెరుగుతోంది. ఇది మెయింటెనెన్స్, రిపైర్, ఓవర్ హాల్ (ఎంఆర్‌ఓ) సేవలకు పెద్ద క్యాప్టివ్ మార్కెట్‌ను సృష్టిస్తుంది. భారతదేశంలో 850 కంటే ఎక్కువ ఎయిర్‌బస్ విమానాలు ఎగురుతున్నాయి. ఎయిర్‌బస్‌కు భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సింగిల్-కంట్రీ మార్కెట్. రాబోయే 20 సంవత్సరాల్లో ఇండియాకు 1,750 విమానాలు అవసరమని అంచనాగా ఉంది. ప్రస్తుతం ఇరుకైన బాడీ కలిగిన ఏ-320 ఫ్యామిలీ విభాగాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఎయిర్‌బస్ విమానాలు భారతదేశ వాణిజ్య విమానాల్లో దాదాపు 65-70 శాతం వరకు ఉన్నాయి. దక్షిణాసియాలో ఎయిర్‌బస్‌కు డెడికేటెడ్ ఎంఆర్‌ఓ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారే అవకాశముంది.

విమానయాన భాగస్వాములకు సమర్థవంతమైన సర్వీసింగ్ సేవల కోసం ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. సమగ్ర ఎంఆర్‌ఓ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కోసం సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మేం ప్రతిపాదిస్తున్న ఎంఆర్‌ఓ హబ్ భారతీయ విమానయాన సంస్థలకు ఫెర్రీ సమయం, ఖర్చులను తగ్గించడమేగాక, విమాన లభ్యతను మెరుగుపరుస్తుంది. దీనివల్ల పొరుగు దేశాలలోని విమాన సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ఎంఆర్‌ఓ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది, మా రాష్ట్రంలో ఉన్న సౌకర్యాలను చూసేందుకు ఏపీని సందర్శించాల్సిందిగా మంత్రి లోకేష్ అహ్వానం పలికారు.



# విదేశాల్లో తెలుగు దళం

## ఏపీ అభివృద్ధి భాగస్వాములు: మంత్రి లోకేష్

- వైసీపీ విధ్వంసం తర్వాత డయాస్పోరా మద్దతు
- సింగపూర్‌లో వాలంటీర్ సమావేశం విజయవంతం
- ప్రతి దేశంలో ముందుగా తెలుగువారే: లోకేష్
- డబుల్ ఇంజన్‌తో రాష్ట్రానికి కొత్త ఊపిరి
- ప్రధాని మోదీ సింగపూర్ పర్యటనకు తెలుగువారు మద్దతు
- తెలుగు డయాస్పోరా వాలంటీర్లతో మంత్రి నారా లోకేష్

**సింగపూర్, జూలై 28(ఎల్లో సింగం):** అయిదేళ్ల వైసీపీ విధ్వంస పాలన చూశాక రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు విదేశాల్లో ఉన్న తెలుగువారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు, అందుకే ఏ దేశం వెళ్లినా సీఎం చంద్రబాబు, నేను తొలుత తెలుగువాళ్లను కలవాలని నిర్ణయించుకున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సింగపూర్ అభివృద్ధి చెందిన తీరును మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇక్కడ ఉన్న తెలుగు వారంతా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేయాలి. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కావడం వల్ల రాష్ట్రం ఊపిరి తీసుకుంటోంది. ప్రధాని మోదీ త్వరలోనే సింగపూర్‌లో పర్యటిస్తారు. ఆ పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయండి. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లను అభినందనలు తెలిపారు.










### ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# మత్తుకు విముక్తి.. మానవ సంబంధాలకు నాంది

**- ప్రజానాడి పిలుపు**

**మంగళగిరి, జూలై 28(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై అత్మకూరు జడ్పీ హై స్కూల్, మున్సిపల్ కార్పోరేషన్ హై స్కూల్(జీఆర్) మంగళగిరిలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందించండి

- ఎత్తిపోతల పథకాల నుంచి తాత్కాలికంగా నీరు నిలుపుదల చేయండి
- ప్రస్తుతం ఉన్న నీటి సామర్థ్యం కంటే మరో 200 క్యూసెక్ లు పెంచాలి
- కాలువల్లో నీరు సజావుగా పారుదలకు తాత్కాలిక సిబ్బందిని నియమించండి
- శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించాలి
- ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





నిమ్మాడ, జూలై 28:
శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందే విధంగా ఇరిగేషన్అధికారులు చర్యలు చేపట్టాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం అధికారుతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివ ర్యులుమాట్లాడుతూ వంశధా ర ఎడమ కాలువ పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి సరఫరాను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని సూచించారు. ప్రధానంగాపలాస, మేఘవ రం, టెక్కలి, నందిగాం మండలాల పరిధిలో ఉన్న శివారు ఆయకట్టుకు నీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవలన్నారు. ప్రస్తుతం గొట్టాబ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా అందిస్తున్న 1600 క్యూసేక్‌ల నీరుకు అదనంగా మరో 200 పెంచాలని సూచించారు. ఎడమ కాలువ ఆయకట్టులో పరివాహక ప్రాంతాల్లో ఉన్న మండలాలకు మినహాయించి ముందుగా దిగువ ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం నారుమళ్లు సిద్ధంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నాటులు నాటు వేసేందుకు వీలుగా నీరు అందించాలని చెప్పారు. ఆ దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశిం చారు. మరో వైపు కాలువలకు గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు కాలువలకు గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీరు సజావుగా వేల్లేందుకు పర్యవేక్షించేందుకు తాత్కాళిక సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుంగా సాగునీరు అందించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవల రవీంద్ర, ఇరిగేషన్ అధికారులు స్వర్ణకుమార్, బి.శేఖర్, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం

- 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్ ను అందిస్తున్న కూటమి ప్రభుత్వం
- సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



నిమ్మాడ, జూలై 28:
ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతీ గడపకూ సంక్షేమ ఫలాలు



అవనిగడ్డ :జులై 28::ఎల్లో సింగం న్యూస్
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ 2వ వార్డు బీసీ కాలనీలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆగష్టు 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించనుందని, ఇప్పటికే తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సాయం చేసిందని పిల్లలు చదువుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,కర్రా సుధాకర్, బండే రాఘవ,పర్చూరి దుర్గాప్రసాద్, బండే కనకదుర్గ, ఘంటసాల రాజ మోహన రావు, విశ్వనాథపల్లి పాప, బచ్చు హనుమాన్, గుంటూరు వినయ్,నాగిడి రాంబాబు, మైల హరిబాబు,షేక్ బాబావలి, గరికిపాటి కృష్ణారావు,జట్టవత్తు శ్రీను, కొండవీటి గోవిందు, గోశాల బాలకోటయ్య, కమ్మిలి సుబ్రమణ్యం,సైకం శ్రీనివాసరావు, నాగిడి గోవిందరాజులు,కొక్కిలిగడ్డ రాము,సైకం నరసయ్య, చెన్ను శివాజీ, కొక్కిలిగడ్డ నాగరాజు, ఉల్లంగుంట వెంకట్రావు, కొల్లూరి ఇమ్మనియేలు, చెన్నగిరి అయ్యప్ప,విశ్వనాథపల్లి నాగ మల్లీశ్వరి, మైల భారతి, అమ్మాజి,రాజనాల ఆదిలక్ష్మి,ఆకుల సీతామహాలక్ష్మి, ఆంగోతు శాంతి తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగు

## - ప్రజల్లో నమ్మకం,అభివృద్ధిలో నూతన శకం - బొబ్బా గోవర్ధన్

చల్లపల్లి :జులై 28::ఎల్లో సింగం న్యూస్
చల్లపల్లి 73 వ బూత్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తెలుగుదేశం నేతలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం చంద్రబాబు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గత ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్,కొల్లూరి వెంకటేశ్వరరావు, మోర్ల రాంబాబు, పైడిపాముల కృష్ణకుమారి, కోట విజయ రాధిక, నిడమానూరి దిలీప్, మోర్ల ప్రసాద్, మోర్ల శివ, షేక్ నభీ ఘోరీ, కొడాలి మురళీ,రావి చిట్టి, తాత ప్రదీప్, పటాన్ జిలానీ తదితరులు పాల్గొన్నారు



## పులివర్తి లక్ష్మీ భారతి నివాళులు అర్పించిన జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు .

పాకాల, జూలై 28/ఎల్లో సింగం
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి నివాళు లర్పించేందుకు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన మంత్రి నిమ్మల రామానాయుడు అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపిన మంత్రి నిమ్మల రామానాయుడు



# వర్షపు నీటి కష్టాలకు ముగింపు

**-శృంగవరపుకోటలో కాలువల నిర్మాణానికి శ్రీకారం**

**-రూ.1 కోటి నిధులతో కాలువ నిర్మాణానికి శుభారంభం**

**- అక్రమ నిర్మాణాలకు బ్రేక్ - కాలువ పనుల ప్రారంభానికి మార్గం సుగమం**

**- ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ నిలబెట్టిన ఎమ్మెల్యే కోళ్ల**

**-పార్టీలకతీత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు ఎమ్మెల్యే కోళ్ల**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 28:- శృంగవరపుకోట మండల కేంద్రంలోని గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి మురుగునీరు ప్రవహించే మార్గం లేక మోకాళ్ళ లోతు నీరు చేరి ప్రజలు అవస్థలు పడిన విషయం అందరికీ తెలిసినదే అదే సమయంలో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి ముప్పు ప్రాంతాలలో పర్యటించిన శృంగవరపుకోట శాసన సభ్యుల కుమారి శృంగవరపుకోట వాసులకు ఇచ్చిన హామీ ప్రకారంగా వారం రోజుల వ్యవధిలోనే రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణం కొరకు కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభానికి సిద్ధమవడం మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు ఇదే విషయమై సోమవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన ఎమ్మెల్యే కోళ్ల అధికారులు పార్టీలకు అతీతంగా మురుగు కాల నిర్మాణానికి సహకరించాలని వాసులను కోరారు అలానే అధికారులను సైతం అధికార పార్టీ వారైనా ప్రతిపక్ష పార్టీ వారైనా ఎవ్వరైనా ఒత్తిళ్లు తెచ్చేందుకు ప్రయత్నించిన వారి వృత్తులకు తలగకుండా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోళ్ల అధికారులను ఆదేశించారు రోడ్డుకు ఇరువైపులా మురుకు కాలువ నిర్మాణం పూర్తి అయినట్టుగా అయితే శృంగవరపుకోట మండల కేంద్రానికి సుదీర్ఘకాలంగా ఉన్న వర్షపు నీటి సమస్య సతశాతం పూర్తి




అవుతుందని రోడ్డుకు ఇరువైపులా మురుకు కాలువ నిర్మాణం పూర్తి అయినట్టుగా అయితే శృంగవరపుకోట మండల కేంద్రానికి సుదీర్ఘకాలంగా ఉన్న వర్షపు నీటి సమస్య సతశాతం పూర్తి అవుతుందని శృంగవరపుకోట లో నివాసం ఉంటున్న వారితోపాటు అటుగా ప్రయాణించే ప్రయాణికులకు దొరికినట్లు అవుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి శ్రీనివాసరాజు,మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,సర్పంచ్ సంతోషి కుమారి, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీఓ సతీష్, ఈఓ అనురాధ మరియు అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15వసారి రక్తదానం చేసిన తెలుగుదేశం వీర అభిమాని సాయి



మచిలీపట్నం :బీ:జులై 26::ఎల్లో సింగం న్యూస్ పక్కవాడికి సహాయం చేస్తే మన పని ఎక్కడ ఆగిపోతుందో అని అనుకునే ఈరోజుల్లో అత్యవసరంగా బ్లడ్ కావాలి అని ఫోన్ చేసి చెప్పగానే నేను ఇస్తాను అంటూ వెంటనే బయలుదేరి వెళ్ళిపోతాడు మా సాయి కృష్ణ. అలా ఒకసారి రెండుసార్లు కాదు. ఇప్పటికి 15 సార్లు స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం చేసాడు. తాజాగా మచిలీపట్నం లోని ప్రవేటు ఆసుపత్రిలో కాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న కృష్ణ మనోహర్ అనే వ్యక్తికి అత్య అత్యవసరంగా %ూదీంజవ% బ్లడ్ కావాలని చెప్పగానే వెంటనే మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేసి వచ్చాడు సాయి. %ూదీంజవ% బ్లడ్ గ్రూప్ అరుదుగా లభించే బ్లడ్ కావడం వలన రక్తదాన శిబిరాలలో రక్తం ఇవ్వకుండా, అత్యవసర సమయాలలో స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడటంలో ఎంతో ఆనందం ఉంటుందని సాయి తన సంతోషాన్ని తెలియచేసాడు.వయసులో చిన్నవాడైనా... సాయి ని అభినందించాల్సిందే..

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సన్మానించిన బీసీ ఐక్యవేదిక



భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (ఎల్లో సింగం ప్రతినిధి: స్థానిక ఎన్నికల్లో బీసి లకు అండగా నిలవాల్సిన భాద్యత అందరిపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లోని వారి స్వగృహంలో హ కలసిన బీసీ ఐక్యవేదిక బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు నాగా సీతారాములును శాలువాతో సత్కరించి, పూల బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపుకు అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య, బీసీ జిల్లా అధ్యక్షులు పిఏ ప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగాని శ్రీనివాస్ యాదవ్,బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, కొత్తగూడెం పట్టణ సెక్రటరీ మహంకాళి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశం నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే

### ప్రజా సమస్యలను తొందరగా పరిష్కరించండి



పాకాల జూలై 28/ఎల్లో సింగం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలతో పాటుగా డిపిఓ సుశీలదేవి పాకాల మండలం ఆదెనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశమైన ఎమ్మెల్యే పులివర్తి నాని మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధనలో భాగస్వామ్యం అవుదాం.నియోజకవర్గ పరిధిలోని గ్రామపంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధిపై ఆరా తీసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో తన పర్యటనల్లో అన్ని మండలాల్లో ఉన్న కొన్ని ముఖ్య సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే పంచాయతీలలో అభివృద్ధికి మీ ఆలోచనలు నాతో పంచుకోండి మీ వంతు సహాయ సహకారాలు అందించండి పంచాయతీలలో భవన నిర్మాణ అనుమతులకు ఎవరి రికమండేషన్లు అక్కరలేదు నిబంధనల ప్రకారం ఇవ్వండి. పన్నులు వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి ఉపయోగించండి స్మశాన వాటికలు, మురుగు కాలువలు, త్రాగునీరు వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.%్డూ%4 సర్వే చేసి బంగారు కుటుంబాలను గుర్తించి వారి దత్తతకు మార్గదర్శకులను గుర్తించండి %్డూ%4 బంగారు కుటుంబాలలో మున్సిపాలిటీలలో ఉన్న స్వీపర్లను కూడా పరిగణలోకి తీసుకొండి పంచాయతీ పరిధిలో జరగాల్సిన అభివృద్ధిని గుర్తించి వాటిని 15 ఫైనాన్స్ కమిషన్ ద్వారా రాబోయే నిధులతో అభివృద్ధి చేయండి: ఎమ్మెల్యే తిరుచానూరు నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి. తనపల్లి క్రాస్ నుండి మామిడికాయల మండి వరకు ఉన్న రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ, విద్యుత్ లైన్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టండితిరుపతి రూరల్ మండలం గాంధీ పురం పంచాయతీలో త్రాగునీరు కలుషితం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించండి పాకాల మండలం దామల చెరువు దగ్గర ఉన్న రైల్వే బ్రిడ్జి దగ్గర వర్షపు నీరు నిలవకుండా చూసి వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా చూడండి సమావేశంలో అధికారులతో సమావేశమై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని .

## అవనిగడ్డ నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన విక్కుర్తి





అవనిగడ్డ :జులై 28::ఎల్లో సింగం న్యూస్ ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అవనిగడ్డ నియోజకవర్గంలో పలువురిని పరామర్శించారు. గాజులవారిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖులు గాజుల మురళీకృష్ణ కుమార్తె లాస్య ఇటీవల చిన్న వయసులో మరణించారు. దీంతో విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ ఆదివారం మురళీకృష్ణను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వేకనూరు గ్రామానికి చెందిన అందే వెంకట సాంబశివరావు ( బుజ్జి ) మాతృమూర్తి బసవపూర్ణమ్మ ఇటీవల మరణించారు.వేకనూరు గ్రామానికి చెందిన అందే వెంకట సాంబశివరావు ( బుజ్జి ) మాతృమూర్తి బసవపూర్ణమ్మ ఇటీవల మరణించారు. దీంతో విక్కుర్తి ఆదివారం వెంకట సాంబశివరావును పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలపడంతో పాటు బసవపూర్ణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తుంగల నారాయణ , యర్రంశెట్టి సురేష్, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య ,రేపల్లె ఈశ్వరరావు, బర్మా బుజ్జి, బర్మా శ్రీనివాస్ రావు, వీ రాజా తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాలకు పూర్వ వైభవం తీసుకొని వస్తాం

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి





మడకశిర: ఎల్లో సింగం ప్రతినిధి....

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పూర్వ వైభవం తీసుకొని వస్తామని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గం లోనిగుడి బండ,అమరాపురం, మండలాల్లో సోమవారం జరిగిన సహకార సంఘం అధ్యక్షులు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి గుడిబండ లోను అమరాపురం,లోనూ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు.గుడిబండ అమరాపురంలో వేలాది మంది నాయకులు కార్యకర్తలు పాల్గొని టపాకాయలు పేల్చి గజమాలతో వారిని స్వాగతించారు.అనంతరం వారు బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేసినివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుండి పురవీధుల గుండా సహకార సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్క నాయకునికిపదవులువస్తాయని వైసిపి నాయకుల అసత్య ప్రచారాలను రైతులు నమ్మకండని వారు రైతులకు ప్రజలకు సూచించారు.. మడకశిర నియోజకవర్గం రాష్ట్రంలో అభివృద్ధిలో మొదటి పది స్థానం లోపల కచ్చితంగానిలబెడతామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో తెచ్చిన పనులు వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా ఆగిపోయాయని ఆగిపోయిన పనులను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ప్రారంభించడం జరిగిందన్నారు,2014 నుంచి 2019 వరకు మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చెందిందని. ఆ తర్వాత 2019 నుండి 2024 వరకు అభివృద్ధి ఆగిపోయిందన్నారు.ఆగిపోయినఅభివృద్ధికార్యక్రమాల న్నీ ఇప్పుడుకచ్చితంగా పూర్తి చేస్తామని వరు హామీ ఇచ్చారు. అదేవిధంగా గుడిబండ,అమరాపురం మండల కేంద్రంలో సహకార సంఘం నూతన భవనం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అమరాపురం మండల కేంద్రానికి ఒక్క మార్కెట్ త్వరలో ఏర్పాటు చేయబోతున్నామన్నారుగుడిబండ, అమరాపురం, మండలాల్లో నేషనల్ హైవే రాబోతోందని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన నాయకులకు పదవులు వస్తాయని ఆ విధంగానే మండలకన్వీనర్లుగా పనిచేసిన మద్దనకుంటప్ప, గణేష్సింగల్వెండోఅధ్యక్షులుగాపదవులురావడంజరిగిం దన్నారు..మడకశిరనియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందులో భాగంగా సోలార్ప్రాజెక్టు తీసుకువచ్చామని జాతీయరహదారులు ,అంతర్గత రహదారులు, మిగతా నియోజకవర్గాల కంటే అత్యధికబడ్జెట్ను తీసుకొస్తామన్నారుగతంలో జగన్మోహన్ రెడ్డి ఎంతమంది పిల్లలు ఉంటే వాళ్లందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు మోసం చేసింది నువ్వు కాదా జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు నారా లోకేష్ బాబు మాటిచ్చారు ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వాళ్లందరికీ తల్లికి వందనం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత ముగ్గురు ఉన్న, ఐదు మంది పిల్లలు ఉన్న అందరికీ తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే మడకశిర నియోజకవర్గంలో దాదాపు 29 కోట్ల రూపాయలు రావడం జరిగిందన్నారు.

ఎన్నికల హామీలో భాగంగా ఒక్కొక్కటి నెరవేర్చుకొని వస్తా ఉన్నాం తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంటి కార్యక్రమం నెరవేర్చడం జరిగిందని,ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నాం. సంపూర్ణ మద్యపానం చేస్తాను అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి సంపూర్ణ మద్యపానం చేశాడా చేయకపోగా వేలకోట్లు అవినీతి చేసిచేసిననాయకులు ఈరోజుజైలుకుపోవడంజరిగిందన్నారు అధికారంలోకి వచ్చిన వారం లోపలే సిపిఎస్ రద్దు చేస్తాను అని చెప్పాడు చేశాడా ఉచిత హామీలు ఇచ్చాడు సిపిఎస్ రద్దు అంశం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విషయంకూడాగమనించలేకపోయాడు జగన్మోహన్ రెడ్డి.గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చినహామీలు నెరవేర్చకపోయినటువంటి కార్యక్రమాలను త్వరలో పాంప్లెట్లు వేయించి ప్రజలకు పొంచిపెట్టే కార్యక్రమం కూడా చేస్తాం.వైసిపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను అపద్దాలనురైతులునమ్మకుండా ఉండాలని గతంలో ఐదు సంవత్సరాలలో సహకారసంఘాల బ్యాంకులను నిర్వీర్యం చేయడం జరిగిందని ఆ విధంగా కాకుండా కూటమి ప్రభుత్వంలో మంచిఆలోచనలు అభివృద్ధిధ్యేయంగా పనిచేస్తున్న నాయకుల అడుగు జాడల్లో ఇప్పుడు రైతులకు కూటమి ప్రభుత్వంలో మంచిఆలోచనలు అభివృద్ధిధ్యేయంగా పనిచేస్తున్న నాయకుల అడుగు జాడల్లో ఇప్పుడు రైతులకు అధికారులు సహకార సంఘం అధ్యక్షులు అందుబాటులో ఉంటారని సకాలంలో రుణాలు మంజూరు చేయిస్తారని రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘాల బ్యాంకులు అభివృద్ధిలో ఉండే విధంగా సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, జడ్పీటీసీ సభ్యులు ,సహకార సంఘం అధ్యక్షులు, గుడిబండ, అమరాపురం, మడకశిర ,రోళ్ల ,అగలి, మండలాల కన్వీనర్లు లక్ష్మీనరసప్ప,కృష్ణమూర్తి, నాగరాజు, ఈరన్న, తిప్పేస్వామి.మాజీ జెడ్పిటిసి సభ్యులు మాజీ కన్వీనర్,శివ రుద్రప్ప,నియోజకవర్గం ఎస్సీసెల్అధ్యక్షులుజయకుమార్,మండలఅధ్యక్షులుచెన్నప్ప,అన్ని అనుబంధ కమిటీ సంఘాల నాయకులు,క్లస్టర్యూనిట్,బూత్ఇన్చార్జిలు,డీలర్లు,టిడిపి జనసేన బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# చెన్నై - సూళ్లూరుపేట ఈ ఎమ్ యు రైల్ సేవలను నాయుడుపేట వరకు పొడిగించండి


# - కేంద్ర రైల్వే సహాయ మంత్రికి ఎంపీ వేమిరెడ్డి వినతి



ప్రస్తుతం చెన్నై – సూళ్లూరు పేట మధ్య నడుస్తున్న ఈ ఎమ్ యు రైల్ సేవలను నాయుడు పేట వరకు పొడిగించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు కేంద్ర రైల్వే సహాయ మంత్రి శ్రీ వీరన్న సోమన్న గారికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో సోమన్నను కలసిన ఎంపీ వేమిరెడ్డి.. నాయుడుపేటలోని సదరన్ రైల్వే ప్యాసింజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఇచ్చిన వినతి పత్రాన్ని అందించారు. నాయుడుపేటతో సహా తిరుపతి జిల్లాలోని చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నివాసితులు, ఉద్యోగులు, వ్యాపార వ్యక్తులు మరియు సాధారణ ప్రజల విజ్ఞప్తి మేరకు చెన్నై-సూళ్లూరుపేట మధ్య నడుస్తున్న %జువీఖ% రైలు సేవలను నాయుడుపేట వరకు పొడిగించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇటీవల నాయుడుపేట ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని, దాంతో కార్మికులు, విద్యార్థులు, సాధారణ ప్రజల రోజువారీ ప్రయాణ అవసరాలు పెరిగాయన్నారు. ముఖ్యంగా చెన్నైకి ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం, చెన్నై మరియు సూళ్లూరుపేట మధ్య 11 ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (ఈ ఎమ్ యు) రైళ్లు నడుస్తున్నాయన్నారు. నాయుడుపేటకు 20 కి.మీ దూరంలో సూళ్లూరుపేట వరకేఈ ఎమ్ యు సేవలు ముగియడంతో, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాంతో ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలపై ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు.ఈ ఎమ్ యు సేవలను నాయుడుపేట వరకు పొడిగించడం వల్ల చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి 5 లక్షల మంది జనాభాకు ప్రయోజనం చేకూరుతుందని, చెన్నై, నాయుడుపేట సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాలకు ప్రయాణించే శ్రామికులకు ఉపయోగమన్నారు. దాంతోపాటు అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు, కనెక్టివిటీ మెరుగుపడుతుందని వివరించారు. ఈ పొడిగింపు చెన్నై-తిరుపతి కారిడార్‌లో నాయుడుపేటకు పెరుగుతున్న డిమాండ్‌ను, వ్యూహాత్మక ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సామాజికంగా ప్రయోజనకరంగా, ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని వివరించారు.ఈ నేపథ్యంలో వినతిని పరిశీలించి %జువీఖ% సేవలను సూళ్లూరుపేట నుండి నాయుడుపేటకు విస్తరించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకునేందుకు సంబంధిత రైల్వే అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు

## -విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు




విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి....

ప్రజలకు ఎటువంటి సమస్య తెలుస్తనివ్వకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడైతే ఎటువంటి సమస్య తలెత్తనివ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండు చూసుకోవాలని అన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరు ఫిర్యాదు చేశారు వారి దగ్గరికి వెళ్లి సమస్యను అర్థం చేసుకొని ఆ సమస్యకు ఎవరు ఫిర్యాదు చేశారు వారి దగ్గరికి వెళ్లి సమస్యను ఆ సమస్యకు అర్థవంతమైన పరిష్కారాన్ని చూపించి శాశ్వతంగా సమస్య తలెత్తకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తాం

## -ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ 'మీ సమస్య-మా బాధ్యత' కార్యక్రమం



**ధర్మవరం, :జూలై 28/ఎల్లో సింగం**

ప్రజలు తమ వద్దకు వచ్చి చెప్పిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో మూడవ రోజు మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ వార్డులోని మారుతీనగర్ పార్క్, 38వ వార్డు కొత్తపేట రైల్వే స్కూల్ వద్ద, 39వ వార్డు రాంనగర్ సచివాలయం వద్ద, 40వ వార్డు తారకరామాపురం డిగ్రీ కళాశాల వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు తీసుకున్నారు. వారి సమస్య ఏంటన్నది తెలుసుకుని.. దీనిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఇళ్లు, ఇళ్ల పట్టాలు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాలతో అందని అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని.. అందులో సాధ్యమైనవి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని.అయితే ఇందులో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు కూడా ఉన్నాయమన్నారు. వీటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వాటికి పరిష్కారం చూపుతున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తైందన్నారు. త్వరలోనే వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వస్తాయన్నారు. వీటికి అనుబంధంగా ఉన్న పథకాలు కూడా వస్తాయన్నారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తాయని, ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే శ్రీవారిని దర్శించుకోవాలి

### భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు





**తిరుమల,జూలై 28/ఎల్లో సింగం**

సామాన్య భక్తుల సౌలభ్యం కోసం వీఐపీలు ఏడాదికి ఒకసారి మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. సోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయనకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఆలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో బయట ఎంత మంచి ఏర్పాట్లు చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే పరిమిత సంఖ్యలో కుటుంబ సభ్యులను తీసుకువస్తే దేవస్థానం నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులందరూ భాద్యతతో హుందాగా ఈ సూచనను పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు చర్యలు

### జిల్లా ఇంచార్జి కలెక్టర్



**మచిలీపట్నం, జూలై 28/ఎల్లో సింగం**

మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అధ్యక్షతన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎం ఎం ఎస్ వై) పథక జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మత్స్య, వ్యవసాయ, నీటిపారుదల, డి ఆర్ డి ఏ, గిరిజన, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో పీఎం ఎం ఎస్ వై పథక పురోగతిపై సమీక్షించారు. సమావేశంలో పీఎం ఎం ఎస్ వై పథకంలోని వివిధ పథకాలకు సంబంధించిన 83 మంది లబ్ధిదారుల దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. దీనితో పాటు సముద్ర తాబేళ్ల సంరక్షణకు సంబంధించిన 62 మెకనైజ్డ్ పడవలకు సంబంధించి 13 టర్టిల్ ఎక్స్ క్లూడర్ డివైస్ దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారి నాగరాజ, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి మణిదర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాలు టూ టౌన్ పోలీస్ విస్తృత తనిఖీలు

## ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ ప్రతాప్ సిబ్బంది తనిఖీలు

# ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28( ఎల్లో సింగం ప్రతినిధి :**

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో 2 టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు నేషనల్ హైవే రుద్రంపూర్ పార్క్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. మావోయిస్టు వారోత్సవాలు జూలై 28 సోమవారం నుండి ఆగస్టు 3 వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సులోని ప్రయాణికులను ఆధార్ కార్డులు ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సులోని ప్రయాణికులను ఆధార్ కార్డులు చూస్తూ వారు ఎక్కడ నుండి ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు ఎందుకు ప్రయాణం చేస్తున్నారో విచారిస్తూ అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తిగా వారి సమాచారాన్ని సేకరించి పంపించడం జరుగుతుంది. టూ టౌన్ సిఐ ప్రతాప్ ప్రతి బస్సును కారు ఆటో లారీలను స్వయంగా దగ్గరుండి తనిఖీలు నిర్వహిస్తూ వారి సమాచారాన్ని సేకరించి సరన పత్రాలు చూపించిన వారిని పంపిస్తూ పలువురికి తగిన సూచనలు చేస్తున్న టూ టౌన్ సీఐ ప్రతాప్. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐలు కిశోర్ కుమార్, ఎం .మనీషా ఏఎస్ఐలు జాన్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బుచ్చి రాములు వీరస్వామి గఫూర్ వజ్జా వెంకటేశ్వర్లు ఓ ఎస్ డి స్పెషల్ పార్టీ టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# కృత్రిమ కొరత సృష్టిస్తే ఖబడ్దార్ - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**- రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదు**

**-దుకాణాల లైసెన్సుల రద్దుకూ వెనుకాడం**

**- జిల్లాలో సమృద్ధిగా ఎరువులు, పురుగుమందులు**

**-అందుబాటులో 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు**

**-నానో యూరియాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం**

**- ప్రకృతి సేద్యం దిశగా అన్నదాతలను మళ్లిస్తున్నాం**

**- పెట్టుబడిని తగ్గించి ఆదాయ వృద్ధికి కృషిచేస్తున్నాం**



విజయవాడ, జూలై ,28/ (ఎల్లో సింగం)

జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.విచ్చలవిడి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం:రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్‌ఎఫ్) వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు అధిక రాబడులు, ఆదాయాలు వస్తాయన్నారు. ఇష్టమొచ్చినట్లు రసాయన ఎరువులు ఉపయోగిస్తే భూ సారం క్షీణిస్తుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించేందుకు, పీఎం ప్రణమ్ పథక లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. నానో యూరియా వల్ల ఎరువు సామర్థ్యంతో పాటు సగానికి సగం ఆదా జరుగుతుందని, అందుకే ఈ నానో యూరియా వినియోగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అగ్రీ టెక్‌ను, అధికా ఆదాయాలు వచ్చే ఉద్యాన పంటలను కూడా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, అగ్రి ఏడీ శ్రీనివాస్, ఏవో విజయ్ కుమార్, తహసీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## వాల్మీకులను ఆదుకుంటాం ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామి

మదనపల్లి : జూలై ,28/ (ఎల్లో సింగం)

వాల్మీకుల ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ కోసం సాయం చేయండి రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆద్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కి వినతిపత్రంవాల్మీకులను అన్ని విధాల ఆదుకోవడానికి సిద్దంగా వున్నామని, వాల్మీకుల డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామి ఇచ్చారు. సోమవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా రామసముద్రం మండలలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆద్వర్యంలో, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సభ్యులు స్దానిక వాల్మీకులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ వాల్మీకుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని హామి ఇచ్చారు. అంతకు ముందు రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు, వాల్మీకుల ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి వాల్మీకుల స్థితిగతులను వివరించారు. అనంతరం మీడియాతో పూలకుంట్ల హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకుల జీవనం దయనీయంగా ఉందిని, దశాబ్దాలుగా ఎస్టి జాబితాలో చేర్చాలనే డిమాండ్ ను పాలకులు పట్టించుకోవడం లేదని, కూటమి ప్రభుత్వం వాల్మీకుల పట్ల సానుకూల దృక్పథంతో ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయడానికి చొరవ చూపాలని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు కోరారు. సామాజిక, ఆర్దిక, రాజకీయ పరంగా అత్యంత వెనుకబడిన వాల్మీకుల విద్య, వైద్యం, రవాణా దూరంగా మారుమూల ప్రాంతంలో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



వాల్మీకుల అభ్యున్నతికి, వారి స్థితిగతులు మార్చడానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. ముఖ్యంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి, వాల్మీకులు నివసించే గ్రామ, పట్టణాలలో ప్రభుత్వం ఇళ్ళు కట్టించి, వాల్మీకి నగర్ పేరుతో కాలనీలు ఏర్పాటు చేయాలి, వాల్మీకుల కోసం ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి, నూతనంగా ఏర్పాటు చేసే వాల్మీకి నగర్ లో రోడ్లు, నీటి వసతి కల్పించాలి, పట్టణాలలో, ప్రతి గ్రామంలో వాల్మీకుల కోసం ప్రత్యేకంగా శ్మశాన వాటికలకు స్దలం కేటాయింపు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి, పేదలైన వాల్మీకుల కుటుంబాలకు జీవనోపాధి కోసం లోన్లు మంజూరు చేయించాలి, చదువుకున్న నిరుద్యోగులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు,రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు గురుమూర్తి, రామసముద్రం నాయకులు కృష్ణమూర్తి, టేకుపల్లి రమణ, పవన్ కుమార్, రాజేంద్ర, గంగన్న, విజయ్, నవీన్, హరిబాబు. గురుమూర్తి, రెడ్డి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ : ఎల్లో సింగం


నందిగామ పట్టణ శ్రీకారం కళ్యాణ మండపం లొ నల్లని రమేష్ బాబు కుమారుడు రిసెప్షన్ వేడుకకు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రంధాలయం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ గా రౌతు

బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి :

రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ గా బొబ్బిలి పట్టణానికి చెందిన ప్రముఖ కాపు నాయకులు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు రౌతు రామమూర్తి నాయుడు ను రాష్ట్ర గ్రంథాలయ శాఖ సభ్యుడిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నియమిం చిది. ఈయన గతంలో ఎన్జీవో నాయకుడిగా పని చేశారు.గతంలో ఏపి ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్రంలోని అనేక మంది ముఖ్యమంత్రి లతోనూ, ఆర్థికశాఖ ఇతర మంత్రులతో చర్చించి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను, వారికి రావలసిన ఆర్థిక సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలోనే ఉత్తమ నాయకుడిగా ప్రభుత్వ ఉద్యోగులతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి నాయుడు ను బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన రాష్ట్ర గ్రంథాలయ సభ్యుడిగా రౌతు రామమూర్తి నాయుడు ను నియమించడంతో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు, రామమూర్తి నాయుడు సొంత గ్రామ జగన్నాధపురం గ్రామ ప్రజలు ఆనంద ఉత్సవాల్లో మునిగిపోయారు. ఆయనకు ఈ పదవ రావడం పట్ల బొబ్బిలి నియోజకవర్గంలోని కాపు సంఘాలు సంబరాలు చేసుకుంటున్నారు. రౌతు రామ్మూర్తి నాయుడు కు



ఈ పదవి రావడానికి కారణమైన బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కి అన్ని వర్గాలు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సభ్యుడిగా నియమితులైన రౌతు రామమూర్తి నాయుడు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు....

## ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో శక్తి టీం ఏర్పాటు: -బొబ్బిలి డీఎస్పీ భవ్యరెడ్డి




బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రతి తరగతికి ఐదుగురు చొప్పున విద్యార్థినిలను ఎంపిక చేసి, వారితో ఒక శక్తీ టీం ఏర్పాటు చేసి,ఆ తరగతిలో ఏదైనా సమస్య ఉంటే పీఈటీ ద్వారా బొబ్బిలి పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం,తద్వారా మహిళలకు మరియు విద్యార్థినిలకు రక్షణ ఇవ్వడం గురించి అన్ని,ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల/కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు హెచ్ఎంలకు అవగాహన కార్యక్రమాన్ని సొమవారం డీఎస్పీ జి భవ్యారెడ్డి శక్తి యాప్ వినియోగం గురించి అందరికీ తెలియజేశారు.ఈ కార్ క్రమంలో బొబ్బిలి ఎంఈఓ-2 జి వాసు, ఎస్ఐ రమేష్,లీగల్ సిబ్బంది మరియు శక్తీ టీ పాల్గొన్నారు.

# నందిగామతో నాకున్న అనుబంధం మాటలలో చెప్పలేనిది

## ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్

### పార్టీకి వెన్నెముకగా ఉంటూ నడిపిస్తున్న తెలుగుదేశ  కుటుంబ కార్యకర్తలకు పేరు పేరునా నా అభినందలు.





నందిగామ టౌన్ : 28 జూలై  ఎల్లో సింగం

నందిగామలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమము అనంతరం నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ , ఏపీ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే  తంగిరాల సౌమ్య ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి మరియు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

మంత్రి పయ్యావుల కేశవ్ , నందిగామ నియోజకవర్గంతో తనకున్న లోతైన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దివంగత నేతలు దేవినేని వెంకటరమణ తంగిరాల ప్రభాకరరావు తో తనకు ఉన్న స్నేహశీలి సంబంధాన్ని ఆయన ఉద్వేగంతో స్మరించారు. దేవినేని వెంకటరమణ, ధూళిపాళ్ల నరేంద్ర తను రాజకీయాలలో ఒకసారి వచ్చామని, రమణ చాలా ముందుచూపు కలిగిన వ్యక్తి అంటూ తంగిరాల ప్రభాకరరావు గారు స్నేహశీలి, చాలా మృదుస్వభి అని తీరిక దొరికితే పుస్తకంతో సహవాసం చేసేవారని రమణ ప్రభాకరరావు నియోజకవర్గంలో సూర్య చంద్రులు అంటూ వారితో ఆయనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య సేవలను, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న కృషిని ఆయన గొప్పగా ప్రశంసించారు. " సౌమ్య నందిగామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించడంలో చూపిస్తున్న చొరవ అభినందనీయం. ఆమె నాయకత్వంలో నందిగామ గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోంది," అని ఆయన అన్నారు. గత వైసిపి పాలకులు మద్యం స్కామ్ లో 3500 కోట్ల రూపాయలు దారి మళ్లించి తాడేపల్లి వద్ద 5 అపార్టుమెంట్లలో దాచి ఉంచారని నియోజకవర్గ కూటమి నేతలు ఆ ప్రాంతాన్ని ఒకసారి సందర్శించి వీలైతే ఫోటో దిగి వైసీపీ పాలనలో జరిగిన దోపిడీని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్క చోట వారు చేయని అన్యాయాలు లేవని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ సమావేశంలో  తంగిరాల సౌమ్య గారు కూడా మంత్రి పయ్యావుల కేశవ్ ని సాదరంగా స్వాగతించారు. నందిగామకు విచ్చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. ఆయన నాయక త్వంలో రాష్ట్ర ఆర్థిక శాఖ అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అమోఘం," అని ఆమె పేర్కొన్నారు. నియోజకవరంలో ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు  నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలు కొరకు త్వరితగతిన నిధులు మంజూరు చేయగలరని కోరారు, ఇటీవల వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ చిన్ని తో సందర్శించడం జరిగినదని చిన్ని గారు రైతు కనీస అవసర నిమ్మిత్తం ఒక్క మోటారును అయిన రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలని తక్షణమే తన నిధుల నుంచి 33 లక్షల రూపాయలు మంజూరు చేసారని చిన్న గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ విషయాన్నీ మంత్రి గారికి వివరిస్తూ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నందిగామ నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహాదుర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు,కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకటసత్యనారాయణ (బాబు) మునిసిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లకొండ సీతారామయ్య, స్థానిక కూటమి నేతలు, తెదేపా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సంస్కరణలు, మరియు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాల గురించి చర్చించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నందిగామ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత మెరుగైన భవిష్యత్తును అందిస్తాయని ఈ సమావేశం ద్వారా స్పష్టమైంది

# స్వచ్ఛందంగా మార్గదర్శులు దత్తత తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురంమన్యం,జూలై 28 : ఎల్లో సింగం ప్రతినిధి...

స్వచ్ఛందంగా, ఉత్సాహంగా,  ముందుకు వచ్చిన వారినే బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. మార్గదర్శకుల ఎంపికకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిందని, దాన్ని తప్పక పాటించాలని తేల్చిచెప్పారు. పీ4, పీజీఆర్ఎస్,ఆర్టీజిఎస్ లెన్స్ పై కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శులకు తలెత్తే సందేహాలను నివృత్తి చేసి, వారు ఇష్టపూర్వకంగా ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మార్గదర్శకుల ఎంపిక ప్రక్రియలో ఎవరిపై ఒత్తిడి ఉండబోదని, మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ఉత్తేజపరచడమే అధికారుల లక్ష్యమని వివరించారు. మార్గదర్శులు ఆర్థికంగా లేదా ఇతర సహాయ సహకారాలను అందించి, బంగారు కుటుంబాన్ని ఆదుకోవచ్చని, అటువంటి వారి పేర్లను మాత్రమే పీ4 నందు నమోదు చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ద్వారా వచ్చిన వినతులపై తక్షణమే స్పందించాలని అన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ చేయాలని తెలిపారు. పీజీఆర్ఎస్ పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని, కావున నిర్ణీత గడువులోగా,నాణ్యతతో కూడిన పరిష్కారం చేయాలని అన్నారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిపై సరైన పరిష్కారాన్ని చూపి, పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. ఆర్టీజిఎస్ లెన్స్ కు సంబంధించిన లింకును జిల్లా అధికారులకు పంపడం జరిగిందని, దాని ఆధారంగా ప్రతి జిల్లా అధికారి లాగిన్ కావాలని అన్నారు. వారి శాఖలకు చెందిన ప్రతి డాక్యుమెంటును అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ వివరాలు స్పష్టంగా పొందుపరచాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్లు డా.పి.ధర్మచంద్రరెడ్డి,ఎస్.దిలీప్ చక్రవర్తి, డ్వామా, ఐసీడిఎస్ పీడీలు కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, డిఎంహెచ్ఓ డా.ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పి.సింహాచలం, ఈపీడిసీఎల్ ఎస్ఈ కె.మల్లికార్జునరావు, బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం వేలం

బొబ్బిల ఎల్లో సింగం ప్రతినిధి....

అక్రమంగా పట్టుబడిన పీడీఎస్ బియ్యాన్ని బొబ్బిలి తహసీల్దార్ ఎం శ్రీను ఆదేశాల మేరకు వేలం వేయడం జరుగుతుందని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న ఉదయం 11 గంటలకు వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.వేలం పాట లో పాల్గొనే వాళ్లు ముందుగా రూ.2 వేల రూపాయలు ధారావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి సాయికృష్ణ అన్నారు. సుమారు 120.45 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంబొబ్బిలి, తెర్లాం మండలం పాయింట్ వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు.

# సచివాలయం సిబ్బందితో సమీక్షా సమావేశం

బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి పురపాలక కార్యాలయంలో పుర పాలక  కమిషనర్ ఎల్.రామలక్ష్మి టౌన్ ప్లానింగ్ డిపార్టుమెం ట్ సంబంధించి వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ సెక్రటరీ లు  మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు .ఈ సమీక్షా సమావేశం లో పురపాలక కమి షనర్ ఎల్ రామలక్ష్మి మాట్లాడుతూ  ప్లానింగ్ సెక్రటరీ అందరు ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు సచివాల పరిధిలో మీ యొక్క జాబ్ చార్ట్ ప్రకారం ఫీల్డ్ విజిట్  చేయవలసిందిగా ఆదేశించారు. సచివాలయ పరిధిలో రోడ్లు మరియు డ్రైన్లు ఎంకరోజ్మెంట్ చేసిన వారికి నోటీసులు జారీ చేసి వాటిని తొలగించి వలసిందిగా పురపా లక కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. సచివా లయ పరిధిలో జరు గుతున్న అనాథరైజ్డ్  కన్స్ట్రక్షన్స్ నిలుపుదల చేసి వాటికి బిల్డింగ్ ప్లాన్స్ పెట్టుకునే విధంగా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లపై డెబ్రీస్ మరియు బిల్డింగ్ మెటీరియల్ ఉన్న ఎడల  వాటిని వెంటనే తొలగించాల ని ఆదేశించారు. రోడ్లు మధ్య స్తంభాలకు మరియు రోడ్లకు ఇరువైపులా ఉన్న హోర్డింగ్స్ కు పర్మిషన్ లేనట్లయితే వాటిని వెంటనే తొలగించాలని పురపాలక సిబ్బందికి పురపాలక కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు.

# సంతానోత్పత్తి కేంద్రాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించండి

### -సమగ్ర నివేదిక సమర్పిచాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం

అమరావతి, ఎల్లో సింగం ప్రతినిధి...

రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫర్టిలిటీ సెంటర్స్ ) పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారు ) తదనంతరం నిర్వహణ నియమాల మేరకు పనిచేసే విషయాన్ని కూడా డిఎమ్ హెచ్ ఓ లు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అధికారక సమాచారం మేరకు రాష్ట్రంలో పనిచేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెదికినపుడు వచ్చిన ఫర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు తెలిసింది.

# ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం

## తోటపల్లి ఇన్ఫిల్ట్రేషన్ బావులను పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి.... దశాబ్దాలుగా తాగునీటి కోసం మన పార్వతీపురం మున్సిపాలిటీలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని, ఈ ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి సరఫరా అందించడమే మా ప్రభుత్వం లక్ష్యమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గరుగుబిల్లి మండలం తోటపల్లి నాగావళి పరివాహక ప్రాంత నుంచి పార్వతీపురం మున్సిపాలిటీకి సరఫరా జరగబోయే ఇన్ఫిల్ట్రేషన్ బావులను ఈ మేరకు సోమవారం మున్సిపల్ అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఈ తాగునీటి విషయంపై ఎవరు పట్టించుకోలేదని, ఈ కారణం వల్లే ప్రజలు తాగునీటి ఇబ్బందులు అనేకంగా ఎదుర్కొన్నా రన్నారు. 40 ఏళ్ల క్రితం స్థాపించిన తోటపల్లి ప్రాజెక్టు పరిస్థితి ఒకటైతే ఇప్పుడున్న పరిస్థితి ఒక ఎత్తు అని, గత వైసిపి పాలకులు ఈ ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించారని, ఈ కూటమి ప్రభుత్వం హయాంలో పార్వతీపురం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత వహిస్తున్నామన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో పాపానికి కూడా ఎవరు చూడడానికి రాలేదని, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో నేను మూడుసార్లు వచ్చి చూశానని, ఇక్కడ పరిస్థితులపై అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే పార్వతీపురం పట్టణ తాగునీటి సమస్య పరిష్కారం జరుగుతుందని అన్నారు. ప్రజలకు తాగునీటి విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీనికి సంబంధించి నిధులు కూడా మంజూరయ్యే విధంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే తాగునీటి సమస్య పరిష్కారం జరుగుతుందని, ప్రజలు దిగులు చందొద్దని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్, డిఈ, ఏఈ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం ప్రకాష్ నారాయణ(జయబాబు ), టీడీపీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, మంతిన రవికుమార్, మజ్జి చంటి, చిన్నం నాయుడు టీడీపీ నాయకులు కోలా మధుసూధన రావు, మజ్జి వెంకటేష్,వలి రెడ్డి జగదీష్, రామరావు, సూర్యనారాయణ పలువురు కౌన్సిల్ సభ్యులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో అభివృద్ధి పనుల శిలాఫలకాల ఆవిష్కరణ

## కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కరపత్రాల పంపిణీ





నందిగామ టౌన్ : జులై 28, ఎల్లో సింగం

నందిగామ పట్టణంలోని చెరువు బజార్ వద్ద అను,అభి థియేటర్ ప్రాంగణంలో సోమవారం నాడు ఒక గొప్ప కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కలిసి పట్టణంలో జరిగిన రాబోయే అభివృద్ధి పనులకు సంబం ధించిన శిలా ఫలకాలను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో రూ. 2.66 కోట్ల వ్యయంతో పట్టణంలోని వివిధ వార్డులలో పూర్తయిన అభివృద్ధి పనులకు, అలాగే రాబోయే రోజుల్లో రూ. 4.69 కోట్ల వ్యయంతో చేపట్టబోయే కొత్త అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ పనులు పట్టణ సౌందర్యాన్ని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. అనంతరం, మంత్రి పయ్యావుల కేశవ్ , ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి తో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కరపత్రాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా పొందుపరచారు. ఈ సందర్భంగా శ్రీ పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. నందిగామ పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు స్థానికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాక, పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాయి," అని అన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం మరియు వారి అవసరాలను తీర్చడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ అభివృద్ధి పనులు స్థానికులకు ఉపయోగపడతాయని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నాము," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహాదుర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు,కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకటసత్యనారాయణ (బాబు) మునిసిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లకొండ సీతారామయ్య, స్థానిక కూటమి నేతలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ ఆవిష్కరణ కరపత్రాల పంపిణీ కార్యక్రమం నందిగామ పట్టణంలో అభివృద్ధి పథంలో కొత్త అధ్యాయాన్ని జోడించింది.

# నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలి - అధికారులకు జిల్లా కలెక్టర్ హితవు



పార్వతీపురంమన్యం, జూలై 28 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలపై నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్య పరిష్కారంతో అర్జీదారులకు మేలు జరిగి సంతృప్తి చెందాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డీ.ఆర్.డి.ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి భాగస్వామ్యమై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 122 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో 48 గం.ల్లోగా పరిష్కరించాలని అన్నారు. అర్జీల పరిష్కారం నాణ్యత కలిగి ఉండాలని ఉద్బోదించారు. ప్రతి కార్యాలయంలో నోడల్ అధికారి ఉండేలా ఆదేశించామని, ఆ దిశగా అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలని తేల్చిచెప్పారు.

**పీజీఆర్ఎస్‌కు అందిన అర్జీల వివరాలు....**

గరుగుబిల్లిలో తూర్పు వైపు నివసిస్తున్న ప్రజలు మంచినీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని, చెరువు నీటిపై ఆధారపడి అనేక వ్యాధులకు గురవుతున్నామని,కావున మినీ వాటర్ ట్యాంకును గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ జి.పద్మావతి, తదితరులు అర్జీని అందించారు.

కురుపాం మండలం సాకి గ్రామానికి వాటర్ ట్యాంక్, వరద రక్షిత గోడ, సీసీ రోడ్లు లేకపోవడం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున ఈ సమస్యలను పరిష్కరించాలని ఎం.సోమేశ్వరరావు కోరారు. సాలూరు మండలం అంటివలస, రెమ్మవానివలసలో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వం వారు సర్వే జరిపించి, పట్టాలు ఇప్పించాలని కోరుతూ సిహెచ్.సుశీల వినతిపత్రం ఇచ్చారు. గరుగుబిల్లి - ఉద్దవాలు గ్రామంకు సరైన రోడ్డు సదుపాయం లేక 8 గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కావున ఈ సమస్యను పరిష్కరించాలని శంకరరావు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. పెదఅంకలాం ప్రాజెక్ట్ ద్వారా తక్షణమే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, గత ప్రభుత్వంలో జరిగిన జైకా నిధులు దుర్వినియోగంపై హై లెవెల్ ఎంక్వయిరీ వేసి పూర్తి దర్యాప్తు చేయాలని గేదెల సత్యనారాయణ అర్జీ అందజేశారు. ఖడ్గవలస గ్రామానికి చెందిన దుర్వినియోగంపై హై లెవెల్ ఎంక్వయిరీ వేసి పూర్తి దర్యాప్తు చేయాలని గేదెల సత్యనారాయణ అర్జీ అందజేశారు. ఖడ్గవలస గ్రామానికి చెందిన ఒమ్మి సింహాచలం అనారోగ్యం బాగోలేక, పూర్తిగా నడవలేక పోతున్నానని, కావున 3 చక్రాల సైకిలుని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందించారు. ఎం.సింగపురం పీహెచ్సీలో ఆశ కార్యకర్తగా ఉద్యోగం ఇప్పించాలని పాలకొండ మండలం ఎం.సింగపురంకి చెందిన టి.లక్ష్మి వినతి పత్రం సమర్పించారు. సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి చెందిన గడసాపు లక్ష్మి తన కుమార్తెకు ప్రభుత్వం వారు మంజూరు చేసిన తల్లికి వందనం పడలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

## -రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**తిరుమల,** ఎల్లో సింగం ప్రతినిధి...
తిరుపతి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రోజుల్లో తిరుపతి పరిసర క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం తెల్లవారుఝామున తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుటుంబంతో కలిసి వైకుంఠ శ్రీనివాసుడి దివ్య దర్శనం చేసుకోవడం అనిర్వచనీయమైన అనుభూతి కలిగించిందని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు బాగుండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని స్వామిని ప్రార్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.
తిరుమల శ్రీవారి దర్శనానంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో పర్యాటక అభివృద్ధి కోసం ఆగస్టు 7,8 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగం, పర్యాటక, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. తిరుపతి జిల్లాలోని వివిధ క్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలన్నింటిని కలిసి టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ శాస్కి పథకం క్రింద మంజూరైన గండికోట పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధి పనులకు ఆగస్టు 1వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. టూరిజం రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పాలసీ ప్రకటనతో తిరుపతి, వైజాగ్ ప్రాంతాల్లో పీపీపీ విధానంలో ఫైవ్ స్టార్ హొటల్లు నెలకొల్పేందుకు పలువురు ఇన్వెస్టర్లు ముందుకొస్తున్నారన్నారు. వాటి ఏర్పాటుకు తాము కృషి చేస్తున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలోని సుదీర్ఘ సముద్రతీరంలో వాటర్ స్పోర్ట్స్, బీచ్ రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైజాగ్-చెన్నై మధ్య క్రూజ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సీ ప్లేన్ ను పూర్తిస్థాయిలో తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజానీకానికి ఉపయోగపడేలా రిషికొండ





ప్యాలెస్ ను తీర్చిదిద్దుతామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృతంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పర్యాటకరంగానికి పూర్తిగా తిలోదకాలిస్తే కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిం దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిం దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలలో మరిన్ని హ్యాండీ క్రాఫ్ట్ సెంటర్స్(లేపాక్షి)ను ఏర్పాటుచేసి హస్తకళను అభివృద్ధిచేసి హస్త కళాకారులను ప్రోత్సహించడానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.
అంతకు ముందు తిరుమల చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు పర్యాటక శాఖ అధికారులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఇన్ చార్జ్ డా.పసుపులేటి హరిప్రసాద్, చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ దేవర మనోహర్, పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ సిరివెల్లు చిన రాయల్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

---

# మా గ్రామంలో భూములు విషయమై భూ స్కాములు ఏమి జరగలేదు

## గంగంపాలెం గ్రామస్తులు

**- మెట్రో ఉదయం విలేకరి మట్ట మెహర్ బాబా గౌడ్ పై చర్యలు తీసుకోవాలని పిఓ,సబ్ కలెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

**- నేను తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిని అని చెప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేస్తున్న బాబా గౌడ్ పై చర్యలు తీసుకోవాలి.**

**- తెలిసి తెలియని తప్పుడు రాతలు వల్ల మాకు రావాల్సిన నష్టపరిహారం అందడం లేదు**



దేవీపట్నం జూలై 28 ( ఎల్లో సింగం ప్రతినిధి ):
దేవీపట్నం మండలం, పోలవరం ముంపు గ్రామమైన,గంగంపాలెం గ్రామస్తులు, సర్వం కోల్పోవడం వాస్తవం, అలాగే భూమికి భూమి నష్టపరిహారం అనేది మా గ్రామంలో అరకొరగా అందటమే నిజం, భూమికి భూమి కొందరి రైతులకుఇంకా భూమికి భూమి ఇవ్వవలసిన అవసరం ఉన్నది, భూమి నష్టపరిహారం కొందరికి రైతులకు ఇవ్వడం జరిగింది, మరికొందరికి పరిహారం ఇవ్వాల్సి ఉంది. అసలే నష్టపరిహారం రాక బతుకు జీవుడా అని ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్న సందర్భంలో కొంతకాలం గా పని కట్టుకుని ఉదయం పత్రిక ప్రతినిధి మట్ట మెహర్ బాబా, వారి పత్రికలలో పదే పదే మా గ్రామంలో భూదందా, స్కాములు జరిగినట్లు పత్రికలో వార్తలు వ్రాయటం వలన మాకు రావలసిన మా గ్రామంలో జరగలేదు, ఇటువంటి వార్తలు రాయటం వల్ల అధికారులలో, లేనిపోని అనుమానాలు , తీసుకొని రావడం వలన నిర్వశితులకు రావలసిన, పరిహారం అందటంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల, నిర్వసితులకు పరిహారం అందటంలో ఆలస్యం అయ్యే ప్రమాదం ఉన్నది, దీనివల్ల పూర్తిగా నిర్వసితులు నష్టపోవాల్సి ఉంటుంది కనుక, ఇప్పటికైనా ఉదయం న్యూస్ ప్రతినిధి. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మట్ట మెహర్ బాబా గౌడ్, తెలిసి తెలియక,అనవసరమైన, అవాస్తవా తప్పుడు రాతలు రాయడం మానుకోవాలని" "పత్రిక ముఖంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం నిర్వాసితులు హెచ్చరించారు. పూర్వం నుండి వారసత్వంగా వస్తూ ఉన్న మా భూములకు మేము, పరిహారము తీసుకొని ఉన్నాము, కానీ ఎవరో భూములకు మేము అక్రమంగా, పరిహారం తీసుకోలేదు, అలాగే అన్ని విషయాలపై, ప్రాజెక్ట్ అధికారి రంపచోడవరం, సబ్ కలెక్టర్, ఆర్ అండ్ ఆర్ అధికారులకు, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు, నిర్వాసితులపై అవస్తవమైన సంఘటనలు, మరోసారి ఉదయం పేపర్లలో, వార్తలు రాయకూడదని, హెచ్చరిస్తూ.. గంగంపాలెం గ్రామస్తులు,మడకం చందర్రావు దొర, తుర్రం బాలుదొర, కోసు సోమన్న దొర, చవళం అప్పారావు దొర, తుర్రం చిన్న బాలు దొర, తదితరులు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగినదని, తెలిపారు

---

# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి...
ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ మేరకు పార్వతీపురం నియోజకవర్గం లోని సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాలతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజలు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, తాగునీరు కొళాయిలు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర సమస్యలపై వినతులు అందించారు. అలాగే సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో సామాగ్రి పోతుందని, ఈ సామాగ్రికి భద్రత కల్పించాలని ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటానని, మీరు ఇచ్చే ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# వైద్యులతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమీక్ష

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి ,,...
పార్వతీపురం నియోజకవర్గం పరిధిలోని పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజల ఆరోగ్య సమస్యలు వైద్య సేవలు ఇతర సమస్యల గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజల అనారోగ్య సమస్యలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేసి సత్వర వైద్య సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో అవసరమైన మేర అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని అన్ని ప్రాంతాల్లోనూ సిబ్బందిని అప్రమత్తం చేయాలని వైద్యులకు సూచించారు. అలాగే ప్రజలను అప్రమత్తం చేసి



పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంచాలన్నారు.

---

# జనసేన కోసం పని చేసే ప్రతీ కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటుంది

**అమరావతి,** ఎల్లో సింగం ప్రతినిధి...
జనసేన పార్టీ కోసం పని చేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం, గౌరవం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా సోమవారం విశాఖపట్నంలోని జనసేన పార్టీ విశాఖ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగబాబు నాయకులతో, కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు. కూటమి పరిపాలన పట్ల ప్రజల్లో చాలా సంతృప్తి ఉన్నదనే సమాచారం రాష్ట్ర నలుమూలల నుంచి అందుతోందని, ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ శాఖల ద్వారా ఆయన చేపడుతున్న అభివృద్ధి పనుల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, కూటమి ప్రభుత్వానికి గౌరవం పెరుగుతోందని వెల్లడించారు.

# సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి

## ఆర్థిక ఇబ్బందులున్నా.. అభివృద్ధి ఆగలేదు

### - అభివృద్ధి సంక్షేమం సిఎం చంద్రబాబుకు రెండు కళ్ళు
### - వచ్చే నెలలో ఉచిత బస్సు అన్నదాత సుఖీభవ
### - వైసీపీ మోసపూరితమాటలు నమ్మొద్దు





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి,..

గత ప్రభుత్వం చేసిన అరాచకాలు,అక్రమాలు కారణంగా రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి ఆగలేదని అపర చాణిక్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పదములో నడిపిస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యమంత్రి ని కొనియాడారు. సోమవారం నాడు మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన మంత్రి సంధ్యారాణికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. పాచిపెంట మెయిన్ రోడ్డు గుండా టాప్ లెస్ జీప్ లో ఊరేగిస్తూ అడుగడుగునా పువ్వుల వాన కురిపిస్తూ హారతులు,సన్మాన, సత్కారాలు గావిస్తూ మంత్రికి మహిళలు నీరాజనాలు పలికారు. వారి ఆదరణ అభిమానానికి సంధ్యారాణి మంత్రముగ్ధులయ్యారు. ఊహించని విధంగా ఆమెకు దారి పొడుగునా హారతులు పట్టడం చూసి ఇంతవరకు తాను పాచిపెంట మండలంలో భారీ ఎత్తున మహిళలు హాజరు కావడం ఇదే మొదటి సారి అనిఅన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమంతా కృతజ్ఞతలు తెలపాలని కోరారు. ఈరోజు ఈ కార్యక్రమంకు భారీ ఎత్తున తరలివచ్చిన జన సమూహానికి తాను రుణపడి ఉంటాను అని అన్నారు.పార్టీ సీనియర్లు కూడా సభలో కొనియాడడం ప్రశంసనీయం. గత ఎన్నికలలో తాను గెలవడానికి పురుషుల కంటేఎక్కువ మహిళలే నాకు ఓటు వేసి గెలిపించారని వారి రుణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలియడం లేదని ఆనందం వ్యక్తం చేశారు. పాచిపెంట మండలానికి 15కోట్ల రూపాయలు తో 186 గోశాలలు, మంజూరు చేసామని తెలిపారు. ఆగస్టు 15 కి ఎకరాలు పోడు భూములకు డి పట్టాలు రెడీ చేసి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. మన రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తున్న చంద్రబాబు నాయుడు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కారని అందులో భాగంగా ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమం గుర్తించిన ప్రజలు మమ్మల్ని ఎన్నుకొన్నారని తెలియజేశారు. తల్లికి వందనం అంత మంది విద్యార్థులకు అందజేస్తున్నామని పల్లె పండగలో రహదారులు నిర్మించామని, ఆగస్టు నెలలో రెండు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఆగస్టు 15 తేదీ నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మరో వారం రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు డబ్బులు వారి అకౌంట్లో వేస్తామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందని ఆమె డంకాపదంగా సభలో ప్రసంగించారు. మూడు ఫ్రీ గ్యాస్ సిలిండర్లు అందించామని గుర్తు చేశారు. అలాగే పూడి నుంచి వణుకు వలస గిరిజన గ్రామం వరకు రహదారి నిర్మాణం కోసం 4.75 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని, సరాయివలస ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కోసం నాలుగు కోట్లు రూపాయలకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గతంలో తనకు పిల్లలు సమస్యలు చెప్పినప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించుకొచ్చానని తెలిపారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని కొంతమంది మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సభకు విచ్చేసిన ప్రజలకు ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధి చేశామని, పెన్షన్ ఒకేసారి 1000 రూపాయలు పెంచి ముసలి, వికలాంగులు, విడోలుకు వెన్ను దన్నుగా నిలిచామన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని ఎద్దేవ చేశారు. సైకో జగన్ శవాలపై రాజకీయం చేయడం, శవాలు దగ్గర నవ్వడం పలకరించడం,జగన్ శవాలపై రాజకీయం చేయడం, శవాలు దగ్గర నవ్వడం పలకరించడం, గంజాయి స్మగ్లర్లు విగ్రహాలు ప్రారంభించడం, తల్లి చెల్లెలను గెంటి వేయడం వలన ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లు ఇచ్చారని అయినప్పటికీ బుద్ధి రాలేదని మంత్రి ఆగ్రహం చెందారు. ముఖ్యమంత్రిగా ఎన్నో తప్పులు చేసిన జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడో అరెస్టుచేసి జైల్లో పెట్టాలని కానీ మా నాయకుడు అలా చేయలేదని అదే ఆయన గొప్పతనం అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో తప్పు చేసిన అధికారులు మాకు అక్కర్లేదని నిజాయితీపరులు ఉండాలన్నారు. పాచిపెంట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ సమక్షంలో మోదుగ గిరిజన పంచాయతీలో కొంతమంది గిరిజన కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు.పార్టీలో చేరిన వారికీ మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలుగురించి ప్రజలు కు వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్,స్థానిక నాయకులు ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, సాలూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కనక బాబు,పార్టీ సీనియర్ నాయకులు మతల బలరాం, పోలినాయుడు, మెహర్ బాబా, మజ్జరావు లను మంత్రి సంధ్యారాణి కొనియాడారు. పాచిపెంట ఎంపీడీవో బీజే పాత్రో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సభ ముగిసేంతవరకు వచ్చిన ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.చివరిగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి ఒక్క మాట చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారంతా తన వీధిలో తన గ్రామంలో ఉన్నవారికి ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన విషయం ఏమిటంటే ప్రతి ఇంట్లో మీ పిల్లలను చక్కగా చదివించాలని చదువుకుంటే ప్రయోజకులై మీ ఇల్లు అభివృద్ధి చెందుతుందని ఇది నా మాటగా చెబుతున్న దయచేసి అర్థం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రజలు అందించిన వినతులు అందుకున్నారు.

## స్కూల్స్ కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

### -నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయాలి
### -జాయింట్ కలెక్టర్ శోభిక కి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి



పార్వతీపురం మన్యం ఎల్లో సింగం ప్రతినిధి....

జిల్లాలో ఉన్న స్కూల్లు, కాలేజీలు సంఖ్య కు మించి విద్యార్థులును ఎక్కించి నడుపుతున్న వాహనాల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్కూల్స్ మరియు కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు.నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయాలని కోరారు. చాలా వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులని ఎక్కిస్తున్నారని,దీని వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.గత ఏడాది మద్యం సేవించి విద్యార్థులు ఎక్కిన వాహనాలు నడపడం వలన,చాలా ప్రమాదాలు జరిగాయి స్కూల్స్ మరియు కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయాలని కోరారు. చాలా వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులని ఎక్కిస్తున్నారని,దీని వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.గత ఏడాది మద్యం సేవించి విద్యార్థులు ఎక్కిన వాహనాలు నడపడం వలన,చాలా ప్రమాదాలు జరిగాయి అన్నారు.బస్సుల ఫిట్నెస్ లు పై పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. మద్యం సేవించి వాహనాల నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక డ్రైవులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, చరణ్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ గ్రీవేన్స్ కు 24 వినతులు

సీతంపేట జూలై 28( ఎల్లో సింగం)



సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీ ఏలో పజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలనుసమర్పించారు. మొత్తం 24 మందివినతి పత్రాలను సమర్పించారు.సీతంపేట మండలం తుంబలి గ్రామాకోదుల వీరఘట్టం గ్రామానికి చెందినత్రినాధరావు తన ఇద్దరు పిల్లలకుతల్లికి వందనం పథకం వర్తించేలాచర్యలు తీసుకోవాలని వినతి పత్రంచెందిన గేదెల జనార్ధనరావు తమసమర్పించారు. పెద్ద పల్లకి గ్రామానికిగ్రామానికి మినీ అంగన్వాడి కేంద్రంమంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు.కుసుమూరుగ్రామానికి చెందిన గేదెల రవి తనకునికి చెందిన కొండలరావు తుంబలి కుట్టుమిషన్ ఇప్పించాలని వినతిపత్రంకావాలనీకుకరెంటు స్తంభాలుమంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. కుంబిడి ఇచ్ఛాపురంగ్రామానికి చెందిన మండంగి బాలకృష్ణఫారెస్ట్ ల్యాండ్ ను రీ సర్వే చేయాలనివినతిపత్రం సమర్పించారు. భామినిమండలం సింగిడి గ్రామానికి చెందినకె.సూర్య వర్మ తనకు శాశ్వత ఉద్యోగంఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన వ్యక్తిపైచర్యలు తీసుకోవాలని వినతి పత్రంసమర్పించారు. పాతపట్నం మండలంకోదూరు గ్రామానికి చెందిన మాలువసోమేశ్వరరావుపవర్ టిల్లర్మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. వీరఘట్టం మండలంఎలిసిపురం గ్రామానికి చెందిన బిడ్డికగౌతమి సిహెచ్ డబ్ల్యు గా నియమించాలని వినతి పత్రంసమర్పించారు .చీడిమాను గూడ సమర్పించారు.గ్రామానికి చెందిన నరేష్ గ్రామానికివరద గోడ మంజూరు చేయాలనిప్రతిపత్రం సమర్పించారు.మణిగ గ్రామానికి చెందిన గజపతిపీఎం జన్ మాన్వారా కమ్యూనిటీఐటిడిఏహాల్ మంజూరు చేయాలనిసంకిలి గ్రామానికి చెందిన నేతాజీవినతిపత్రం సమర్పించారు. పెద్దఅటవీ పట్టా మంజూరు చేయాలనిమృతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలోజి.చిన్నబాబు, ఈ ఈ కుమార్, డిప్యూటీడీఈవో రామ్మోహన్రావు, ఉపాధి హామీఏపిడి శ్రీహరిరావు, వెలుగు ఏపిడిపీహెచ్చన్యాసిరావు, గణేష్, ఏఎంవో కోటిబాబు, ఇతర అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex,
Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in